TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
ఆదివారం 28 జూలై 2024

## తెలంగాణ గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మ







సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం 28 జూలై 2024 పేజీలు :16 వెల :రూ 6/-



# భారాస పథకాలన్నీ స్కామ్‌లే!

## వాస్తవాలన్నీ బయట పెడతాం

## మీ పాలనంత చీకటి సామ్రాజ్యమే

- -కేంద్రంతో గత భారాస ప్రభుత్వం కుదుర్చుకుంది
- -డిస్కంలపై కేంద్రం చర్యలు తీసుకునే ప్రమాదం
- -వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి పాతబస్తీ మెట్రో పూర్తి
- -గొర్రెల పంపిణీలో రూ.700 కోట్ల కుంభకోణం
- -శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- -విద్యుత్ ఒప్పంద పత్రాలను సభకు అందించిన సీఎం

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

కేంద్రంతో గత భారాస ప్రభుత్వం చేసుకున్న దుర్మార్గపు ఒప్పందాలు తెలంగాణకు గుదిబండగా మారనున్నాయని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ డిస్కంలపై కేంద్రం చర్యలు తీసుకునే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్లను పెడతామంటూ 2017 జనవరి 4న కేంద్ర ప్రభుత్వంతో భారాస ప్రభుత్వం, రాష్ట్ర డిస్కంలు ఒప్పందంపై సంతకాలు చేశాయని సీఎం చెప్పారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ ఫీడర్ల వద్ద 2017 జూన్ 30కల్లా, 500 యూనిట్లలోపు వాడే కనెక్షన్లకు 2018 చివరికల్లా, 200 యూనిట్లలోపు వాడే కనెక్షన్లకు 2019 చివరికల్లా మీటర్లు పెడతామని అప్పటి రాష్ట్ర విద్యుత్‌శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్ర, తెలంగాణ దక్షిణ, ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)ల సీఎండీలు రఘుమారెడ్డి, గోపాలరావు సంతకాలు చేశారన్నారు. ఒప్పందానికి సంబంధించిన పత్రాలను సభకు రేవంత్‌రెడ్డి అందజేశారు. శనివారం అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. “ఈ స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే డిస్కంలపై కేంద్రం చర్యలు తీసుకునే అవకాశముంది. డిస్కంల మెడపై కత్తి వేలాడుతోంది. ఎన్నికలకు ముందు వ్యవసాయ కనెక్షన్లకు మీటర్లు పెడితే రైతులు ఉరేస్తారని తెలిసి.. మీటర్లు వివరాలు 2 పేజీలో



## మోసం అంటేనే భారాస

## నమ్మకం అంటేనే కాంగ్రెస్

### త్వరలో కొత్త రేషన్‌కార్డులు ఇస్తాం

### మాది వందశాతం వాస్తవిక పద్దు

### మేం గొప్పలకు పోలేదు

### బడ్జెట్‌పై చర్చలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పన్నులు పెంచదని, ప్రజలపై ఏమాత్రం భారం వేయబోదని ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. మోటార్లకు మీటర్లు పెట్టబోమన్నారు. త్వరలో కొత్త రేషన్‌కార్డులు ఇస్తామన్నారు. నూటికి నూరుశాతం తమ గ్యారంటీ హామీలను అమలు చేస్తామని చెప్పారు. శనివారం శాసనసభలో బడ్జెట్‌పై జరిగిన చర్చకు ఆయన సమాధానం చెప్పారు. “ఐదేళ్లు ఆషామాషీగా అధికారంలో ఉండడానికి రాలేదు. ప్రజలకు చెప్పిన ప్రతి వాగ్దానం నెరవేరుస్తాం. మరో ఇరవై ఏళ్లు కాంగ్రెస్ పార్టీనే ఈ రాష్ట్రంలో అధికారంలో ఉంటుంది. భారాస పదేళ్లపాటు పాలన చేసి, చెప్పిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా పూర్తి చేయలేదు. ఆ ప్రభుత్వం 2014 నుంచి 2023 వరకు ప్రవేశపెట్టిన బడ్జెట్ వాస్తవాలకు దూరంగా ఉంది. గొప్పల కోసం అయితే మేం కూడా రూ.3.50 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టేవాళ్లం. మా ప్రభుత్వం అన్ని కోణాల్లో ఆలోచించి ప్రజల అవసరాలు, ఆకాంక్షల మేరకు బడ్జెట్‌ను తెచ్చింది. మాది 100% వాస్తవిక పద్దు. రాష్ట్రంలో వివరాలు 2 పేజీలో

# ‘ఎల్లంపల్లి’ ఎత్తిపోతలు షురూ




## నంది, గాయత్రి పంప్‌హౌస్‌ల మోటార్లు ప్రారంభం

## మధ్యమానేరుకు గోదావరి జలాల తరలింపు

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

ధర్మారం, రామడుగు, లక్సెట్టిపేట, న్యూస్‌టుడే: వానాకాలం ప్రారంభమైన దాదాపు 45 రోజుల తర్వాత తొలిసారి పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయి. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 20.17 టీఎంసీలు కాగా శనివారం మధ్యాహ్నం నాటికి 17.39 టీఎంసీలు దాటడంతో నిండుకుండలా మారింది. ప్రాజెక్టులోకి పది రోజుల వ్యవధిలో 12 టీఎంసీల వరద నీరు చేరింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర భారీ, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మధ్యాహ్నం 2గంటలకు నీటి విడుదల ప్రారంభించారు.ఎగువ నుంచి 12,931 క్యూసెక్కుల వరద వస్తుండటంతో హెడ్ రెగ్యులేటరీని తెరిచి పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని నందిమేడారం ప్రాజెక్టుకు 12,600 క్యూసెక్కుల మేర తరలిస్తున్నారు. హైదరాబాద్ తాగునీటి అవసరాలకు 331 క్యూసెక్కులను వదిలేస్తున్నారు. నంది పంప్‌హౌస్‌లో మొదట ఒక మోటారును ప్రారంభించిన అధికారులు సాయంత్రానికి నాలుగు మోటార్ల ద్వారా కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గాయత్రి పంప్‌హౌస్‌కు 12,600 క్యూసెక్కులను వదులుతున్నారు. గాయత్రి పంపుహౌస్‌లోని నాలుగు మోటార్ల ద్వారా వరదకాలువలోకి నీటిని ఎత్తిపోస్తుండటంతో గోదావరి జలాలు మధ్యమానేరు (శ్రీరాజరాజేశ్వర) జలాశయానికి చేరుతున్నాయి. మధ్యమానేరు పూర్తిస్థాయి నీటిమట్టం 27.54 టీఎంసీలు కాగా ప్రస్తుతం ఆరు టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. మధ్య మానేరు నిండిన తర్వాత ఎగువ మానేరుకు దాంతోపాటు అన్నపూర్ణ, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ వివరాలు 2 పేజీలో

## బొగ్గు భయపెడుతోంది?




# పీ-4తో పేదరిక నిర్మూలన




- -ప్రజాభాగస్వామ్యం తోడైతేనే అసమానతలకు అడ్డుకట్ట
- -నదుల అనుసంధానాన్ని యుద్ధప్రాతిపదికన చేపట్టాలి
- -తయారీ రంగ హబ్‌గా దేశాన్ని తీర్చిదిద్దాలి
- -అధిక జనాభాను బలంగా మార్చుకోవాలి
- -నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదనలు

**ఏపీ అక్షరవిజేత**

దేశంలో సంపూర్ణ పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజా భాగస్వామ్యం (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టిసిపేషన్) విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిపాదించారు. ఇంతవరకు ప్రభుత్వాలు అమలు చేసిన ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానంతో దేశం ఎలా లబ్ధి పొందిందో అందరూ చూశారని.. ఇప్పుడు ఇందులో ప్రజలను కూడా భాగస్వాములను చేయాలని కోరారు. దేశంలో తొలి పది శాతం మంది సంపన్నులు అట్టడుగున ఉన్న 20% మందిని దత్తత తీసుకొని వారి అభ్యున్నతికి బాటలు వేసేలా విధాన రూపకల్పన చేస్తే పేదరిక నిర్మూలన వేగంగా జరుగుతుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో తాము ఈ విధానాన్ని అమల్లోకి తేబోతున్నట్లు ఆయన ప్రకటించారు. భారత్ ఆర్థికంగా 3వ స్థానానికి చేరుకోవడం ఖాయమైంది వివరాలు 2 పేజీలో


అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION



# మీటర్లపై దుర్మార్గపు ఒప్పందం

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

**మొదటిపేజీ తరువాత**

శనివారం అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "ఈ స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే డిస్కంలపై కేంద్రం చర్యలు తీసుకునే అవకాశముంది. డిస్కంల మెడపై కత్తి వేలాడుతోంది. ఎన్నికలకు ముందు వ్యవసాయ కనెక్షన్లకు మీటర్లు పెడితే రైతులు ఉరేస్తారని తెలిసి.. మీటర్లు పెట్టకుండా తిరగబడ్డామని భారాస నేతలు చెబుతున్నారు. వ్యవసాయ మీటర్లు పెడతామని నేను అనని మాటలను అన్నట్లుగా చెబుతూ శాసనసభను భారాస సభ్యుడు హరీశ్‌రావు తప్పుదోవ పట్టించేందుకు యత్నిస్తున్నారు. ఆయన మాటలు విని వ్యవసాయ మోటార్ల వద్ద మీటర్లు పెడతానని అన్నానా అని నాకే అనుమానం వచ్చింది. రికార్డులను తెప్పించి పరిశీలించా. గతంలో భారాస ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను పెడతామని ఒప్పందం చేసుకున్న పత్రాలనూ తెప్పించా. ఇందులో రెండు డిస్కంల సీఎండీలు చేసిన సంతకాలతో వివరాలన్నీ స్పష్టంగా ఉన్నాయి. వారు చేసుకున్న ఒప్పందం బయటపడినందుకు సభకు క్షమాపణ చెబుతారని ఊహిస్తే.. మళ్లీ తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు.

డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద 100% మీటర్లు పెడతామని ఒప్పందంపై సంతకాలు చేశారు. అవి వ్యవసాయ కనెక్షన్ల వద్దే ఉంటాయి కదా. ఈ ట్రాన్స్‌ఫార్మర్లకు స్మార్ట్ మీటర్లు పెడతామని మోదీ సమక్షంలో 2017 జనవరి 4న సంతకాలు చేసిన ఒప్పందానికి సంబంధించిన రికార్డులన్నీ ఇక్కడే ఉన్నాయి. ఈ ఒప్పందాల కారణంగా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయక తప్పని పరిస్థితి ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి ఏర్పడింది. ఒప్పంద పత్రాలను మేం బయటపెట్టాం. ఇప్పటికైనా మీ(హరీశ్‌రావు) అనుభవాన్ని అబద్ధాలకు వినియోగించకుండా గతంలో చేసిన పాపాలకు సభ ద్వారానైనా ప్రజలకు క్షమాపణ చెపితే రాబోయే రోజుల్లో ఒకటో అరో సీట్లు వస్తాయి. ఇలాగే అబద్ధాలు చెబితే వచ్చే స్థానిక ఎన్నికల్లో ఒక్క వార్డు మెంబరు సీటు కూడా రాదు.

**గొర్రెల పంపిణీ, బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్లపై విచారణకు సిద్ధమా?**

భారాస ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి జరిగినట్లు నివేదిక వచ్చింది. భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అబద్ధాలతో.. ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారు. మభ్యపెట్టాలని చూస్తే ప్రజలు నమ్మరు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు ప్రజలు బుద్ధిచెప్పినా ఆ పార్టీ నేతల్లో ఎలాంటి మార్పు రాలేదు. అవే అబద్ధాలు చెబుతున్నారు. రూ.లక్షల కోట్ల విలువైన అవుటర్ రింగు రోడ్డును రూ.7 వేల కోట్లకు తెగనమ్మారు. గొర్రెల పథకం పేరుతో రూ.కోట్లు దండుకున్నారు. అక్రమార్కుల మధ్య పంపకాల్లో తేడాలు రావడంతో ఇది బయటపడింది. పోలీసులు కేసులు నమోదు చేశారు. ఏసీబీ అధికారులు పైపైన విచారణ చేస్తేనే రూ.700 కోట్ల కుంభకోణం జరిగినట్లు తేలింది. దీనిపై ఇప్పుడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) రంగంలోకి దిగింది. బతుకమ్మ పండగ సెంటిమెంటును అడ్డం పెట్టుకుని దోపిడీ చేశారు. నేతన్నలకు సాయం చేస్తామని చెప్పి సూరత్ నుంచి కిలోల లెక్కన చీరలు తెచ్చి పంపిణీ చేశారు. వాటి నాణ్యతను చూసిన ఆడపడుచులు ధరించలేదు. పొలాలకు రక్షణగా కట్టారు. కొన్ని ప్రాంతాల్లో తగలబెట్టారు.

**పాలమూరులో ఒక్క ప్రాజెక్టూ చేయలేదు..**

కాళేశ్వరం ప్రాజెక్టుకు చేసిన ఖర్చును ఇష్టమొచ్చినట్లు చెబుతున్నారు. అప్పుల గురించీ చెబుతున్నారు. అమ్ముకున్న లెక్కలు చెప్పటం లేదు. వాటినీ తీద్దాం. రంగారెడ్డి జిల్లాలో భూములు అమ్ముకుని.. ఆ జిల్లాకు చుక్క నీరు కూడా ఇవ్వలేదు. 2009లో పాలమూరు ప్రజలు భుజాలపై మోసి.. కేసీఆర్‌ను ఎంపీగా గెలిపించారు. అయినా ఒక్క నీటి ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదు. పాలమూరు ప్రజల వలస జీవితాలు మరింత దయనీయంగా మారాయి. గడిచిన పదేళ్ల కాలంలో మరీ అన్యాయం చేశారు. పదేళ్ల కాలంలో రూ.17.5 లక్షల కోట్ల నుంచి రూ.20 లక్షల కోట్ల వరకు భారాస ప్రభుత్వం ఖర్చు చేసింది. అయినా పాలమూరుకు మేలు జరగలేదు. రంగారెడ్డి జిల్లా కూడా మోడువారిపోయింది. మూడు వేల టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో కలిసినా పర్వాలేదు.. చుక్క నీరు ఇవ్వకూడదన్న దుర్మార్గపు ధోరణితో భారాస ప్రభుత్వం వ్యవహరించింది. భారాస హయాంలో నిజాయతీగా పాలన అందించి ఉంటే బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్లు, గొర్రెల పంపిణీపై విచారణకు సిద్ధంగా ఉన్నారా?" అని ముఖ్యమంత్రి సవాల్ చేశారు.

**ఒప్పందంలో ఏముంది?**

శాసనసభలో సీఎం అందజేసిన విద్యుత్ ఒప్పంద పత్రంలో వివరాలిలా ఉన్నాయి. తెలంగాణ డిస్కంలు ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయి. వీటి రెవెన్యూ లోటు 2016-17లో రూ.4,380 కోట్లు ఉంది. 2015 మార్చి 31 నాటికి డిస్కంల నష్టాలు రూ.9,875 కోట్లు, 2015 సెప్టెంబరు నాటికి అప్పులు రూ.11,897 కోట్లకు చేరాయి. ఈ ఆర్థిక సంక్షోభం నుంచి డిస్కంలను బయటపడేసేందుకు 'ఉదయ్' పథకం కింద కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ డిస్కంలు కలసి 'త్రైపాక్షిక ఒప్పందం'పై 2017 జనవరి 4న సంతకాలు చేశాయి. దీని ప్రకారం అప్పుల్లో 75 శాతం డిస్కంల పేరుపై నుంచి రాష్ట్ర ప్రభుత్వం పేరు మీదకు 2017 మార్చి 31కల్లా బదిలీ అయింది. ఒప్పందం ప్రకారం డిస్కంలు పలు నిబంధనలను అమలు చేయాలి. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ ఫీడర్ల వద్ద 2017 జూన్ 30కల్లా, 500 యూనిట్లలోపే వాడే కనెక్షన్లకు 2018 చివరికల్లా, 200 యూనిట్లలోపు వాడే కనెక్షన్లకు 2019 చివరికల్లా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలోని అన్ని 11 కేవీ ఫీడర్ల వద్ద కరెంటు ఎంత సరఫరా అవుతుందనేది 2018 మార్చి 31కల్లా ఆడిట్ చేసి నివేదికలు ఇవ్వాలి.

**అక్బరుద్దీన్ కొడంగల్‌లో కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తే గెలిపిస్తా**

మెట్రోరైలు రెండోదశ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడిగామని, కేంద్రం ఇచ్చినా.. ఇవ్వకపోయినా వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికల్లా పాతబస్తీకి మెట్రోరైలు మార్గం పూర్తి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేయడానికి పాతబస్తీలో మెట్రోరైలులో ప్రయాణించి వెళ్లడానికి మజ్లిస్ నేత అక్బరుద్దీన్ ఒవైసీకి అవకాశం కల్పిస్తామని చెప్పారు. శనివారం శాసనసభలో అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలపై సీఎం సమాధానమిచ్చారు. "కొడంగల్‌లో అక్బరుద్దీన్ కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తే నేనే చీఫ్ ఎలెక్షన్ ఏజెంట్‌గా పనిచేసి గెలిపిస్తాను. గతంలో జైపాల్‌రెడ్డి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా నిధులు మంజూరు చేయించి.. హైదరాబాద్‌లో మెట్రోరైలు తొలిదశ నిర్మాణానికి కృషి చేశారు. గత భారాస పాలనలో పాతబస్తీకి మెట్రో రైలు నిర్మాణం పూర్తి చేయలేదు. ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు భూసేకరణ పూర్తయినా... మెట్రోరైలు మార్గం తొలిదశలోనే మంజూరైనా ఎందుకు నిర్మించలేదని నిర్మాణ కంపెనీ ప్రతినిధులను ఇటీవల నేను ప్రశ్నించా.

మేం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండోదశ కింద ఫలక్‌నుమా నుంచి చాంద్రాయణగుట్ట వరకు, అక్కడి నుంచి విమానాశ్రయం వరకు పాతబస్తీలో మెట్రోరైలు మార్గం నిర్మాణానికి శంకుస్థాపన చేశాం. రెండోదశలో మొత్తం 78 కిలోమీటర్ల దూరం మెట్రోరైలు మార్గాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో నిర్మించాలని కేంద్రానికి నివేదిక సమర్పించాం. ప్రాజెక్టు వ్యయంలో 45% రుణంగా తీసుకుంటామని, 35% రాష్ట్రం భరిస్తుందని, కేంద్రం 15 శాతమిస్తే.. మిగిలిన 5% ప్రైవేటు భాగస్వామ్యం కింద తీసుకోవాలని ప్రణాళిక సిద్ధం చేశాం. గత ప్రభుత్వం తమ భూముల విలువలు పెంచుకోవడానికి హైటెక్ సిటీ నుంచి విమానాశ్రయానికి మెట్రో రైలుమార్గం నిర్మాణానికి టెండర్లు పిలిచింది. జూబ్లీహిల్స్, హైటెక్ సిటీ నుంచి ఎయిర్‌పోర్టుకు వెళ్లడానికి 8 వరసలతో ఔటర్ రింగ్ రోడ్డు ఉంది. అక్కడి నుంచి కార్లలో వెళ్తారు. పేదలు మెట్రోలో ప్రయాణిస్తారు. వారి కోసం తక్కువ దూరంలో పూర్తయ్యేలా నాగోలు నుంచి ఎల్బీనగర్, చాంద్రాయణగుట్ట వరకు.. అక్కడి నుంచి విమానాశ్రయం వరకు పాతబస్తీలో మెట్రో రైలుమార్గం నిర్మాణానికి శంకుస్థాపన చేశాం.

ఎన్నికల ప్రచారంలో చిన్నపిల్లలను వినియోగించారంటూ అమిత్‌షా, కిషన్‌రెడ్డిలపై పెట్టిన కేసును రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకుందని అక్బరుద్దీన్ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదు. వారిపై ఫిర్యాదు చేసిందే కాంగ్రెస్ పార్టీ. ఎవరు ఔనన్నా కాదన్నా దేశ ప్రధానిగా రాష్ట్రాలన్నింటికీ మోదీ పెద్దన్న లాంటివారు. ప్రధాని, సీఎంల మధ్య సఖ్యత, సమన్వయం ఉండాలనే ఆలోచనతో రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశాను. ఈ మాటలు ఆయన చెవిలో చెప్పలేదు. ఆదిలాబాద్ సభలో అందరి ముందే చెప్పా. రాష్ట్ర ప్రయోజనాల కోసమే మోదీని పెద్దన్న అని సంబోధించాను తప్ప రాజకీయ ప్రయోజనం కోసం కాదు. ఖర్గే, సోనియా గాంధీ, తెలంగాణలోని 64 మంది ఎమ్మెల్యేలు ఎన్నుకుంటే సీఎం అయ్యాను. గత ప్రభుత్వం పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తామని చెప్పినట్లుగా.. మేం మాటలు చెప్పం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# తెలంగాణ గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మ

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

**మొదటిపేజీ తరువాత**



కేంద్ర ప్రభుత్వం 10 రాష్ట్రాలకు గవర్నర్లను నియమించింది. ఇందులో ఏడుగురిని కొత్తగా నియమించగా, ముగ్గురిని ఒకచోట నుంచి మరోచోటకు బదిలీ చేసింది. శనివారం రాత్రి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ గవర్నర్‌గా త్రిపుర మాజీ ఉప ముఖ్యమంత్రి జిష్ణుదేవ్ వర్మ (66) నియమితులయ్యారు. 1957 ఆగస్టు 15న జన్మించిన ఆయన త్రిపుర రెండో ఉప ముఖ్యమంత్రిగా 2018 నుంచి 2023 వరకు పని చేశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగానూ సేవలందించారు. ఆయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో 1990లో భాజపాలో చేరారు. తెలంగాణ భాజపా నేత ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్‌గా నియమితులుకాగా, ఆ రాష్ట్రానికి చెందిన నాయకుడు తెలంగాణ గవర్నర్‌గా రావడం విశేషం.

# 'ఎల్లంపల్లి' ఎత్తిపోతలు షురూ

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

**మొదటిపేజీ తరువాత**

ధర్మారం, రామడుగు, లక్షెట్టిపేట, న్యూస్‌టుడే: వానాకాలం ప్రారంభమైన దాదాపు 45 రోజుల తర్వాత తొలిసారి పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయి. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 20.17 టీఎంసీలు కాగా శనివారం మధ్యాహ్నం నాటికి 17.39 టీఎంసీలు దాటడంతో నిండుకుండలా మారింది. ప్రాజెక్టులోకి పది రోజుల వ్యవధిలో 12 టీఎంసీల వరద నీరు చేరింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర భారీ, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మధ్యాహ్నం 2గంటలకు నీటి విడుదల ప్రారంభించారు.ఎగువ నుంచి 12,931 క్యూసెక్కుల వరద వస్తుండటంతో హెడ్ రెగ్యులేటరీని తెరిచి పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని నందిమేడారం ప్రాజెక్టుకు 12,600 క్యూసెక్కుల మేర తరలిస్తున్నారు. హైదరాబాద్ తాగునీటి అవసరాలకు 331 క్యూసెక్కులను వదిలేస్తున్నారు. నంది పంప్‌హౌస్‌లో మొదట ఒక మోటారును ప్రారంభించిన అధికారులు సాయంత్రానికి నాలుగు మోటార్ల ద్వారా కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గాయత్రి పంప్‌హౌస్‌కు 12,600 క్యూసెక్కులను వదులుతున్నారు.ప్రస్తుతం ఆరు టీఎంసీలు మాత్రమే ఉన్నాయి.రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ జలాశయాలకు నీటిని తరలించే అవకాశం ఉంటుందని కాళేశ్వరం ప్రాజెక్టు సీఈ సుధాకర్‌రెడ్డి తెలిపారు.

# ప్రజల మీద పన్నులు వేయం

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

**మొదటిపేజీ తరువాత**

**రుణమాఫీని సుసాధ్యం చేశాం**

మా బడ్జెట్లో వ్యవసాయానికి రూ.72 వేల కోట్లకుపైగా ప్రతిపాదించాం. అసాధ్యం అన్న రుణమాఫీని సుసాధ్యం చేశాం. భారాస ప్రభుత్వం రైతుబంధు పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది. ప్రతిపైసా అర్థవంతంగా ఖర్చు చేయడానికి రైతు భరోసా అంశాన్ని ప్రజల వద్దకే తీసుకెళ్లాం. వారి సూచనలతో మార్గదర్శకాలు తయారుచేసి కచ్చితంగా 100% రైతు భరోసాను అమలు చేస్తాం. భూమిలేని నిరుపేద కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని బడ్జెట్లో ప్రతిపాదించాం. ఇది విప్లవాత్మకమైన నిర్ణయం.

**రాజధానికి పెద్దపీట**

రాజధాని అభివృద్ధికి రూ.పది వేల కోట్లు కేటాయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. ఆది నుంచి కాంగ్రెస్ చేసిన అభివృద్ధి వల్లే హైదరాబాద్‌కు వెల్లువలా పెట్టుబడులు వచ్చాయి. హైదరాబాద్‌కు రావాల్సిన నీళ్లను మధ్యలోనే గండిపెట్టి గజ్వేల్‌కు తరలించుకుపోయారు ఆనాటి భారాస పాలకులు. మళ్లీ తామే హైదరాబాద్‌ను అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరం. మూసీ పునరుద్ధరణ ద్వారా నగరం దేశానికి తలమానికంగా మారుతుంది. పాతనగరాన్ని తీర్చిదిద్దుతాం.

**చెరువుల ఆక్రమణదారుల భరతం పట్టనున్న హైడ్రా**

హైదరాబాద్‌లో శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం. కొత్తగా హైడ్రా సంస్థను నెలకొల్పాం. 2014 నాటికి హైడ్రా పరిధిలో ఉన్న చెరువులు ఎన్ని.. 2024 నాటికి ఉన్నవెన్ని అని లెక్క తీస్తాం. కబ్జాలను తొలగిస్తాం. తిరిగి చెరువులను పునరుద్ధరిస్తాం. హైడ్రా.. చెరువులను ఆక్రమించుకున్న వారి భరతం పడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4 నెలల్లోనే రాష్ట్రంలో 32,410 మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చింది. మరో 35 వేల ఉద్యోగాలకు పోటీ పరీక్షలు నిర్వహించడానికి ప్రక్రియ నడుస్తోంది. ఖాళీలన్నింటిపై త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం. రాష్ట్రంలో 2035 నాటి వరకు ఎంత కరెంటు అవసరమో అంతా సిద్ధం చేస్తున్నాం. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సమీకృత గురుకులాల ద్వారా దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలువబోతోంది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం. పోటీ పరీక్షల అభ్యర్థుల కోసం ప్రతి నియోజకవర్గంలో ఒక అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్ నెలకొల్పుతాం. తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరుల్ని చేసేందుకు ఏడాదికి రూ.20 వేల కోట్ల చొప్పున, అయిదేళ్లలో రూ.లక్ష కోట్ల రుణాలు ఇస్తాం. సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి, వారిని అందులో భాగస్వాముల్ని చేస్తాం. డ్వాక్రా సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి హైదరాబాద్‌లో శిల్పారామం పక్కన విలువైన మూడున్నర ఎకరాల భూమిని కేటాయించాం. ప్రతి జిల్లాలో మార్కెటింగ్ సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నాం. భారాస ప్రభుత్వమే పెన్షన్లను సరిగా ఇవ్వలేదు. రెండు నెలల పెన్షన్‌ను ఎగ్గొట్టింది. మేం క్రమం తప్పకుండా ఇస్తున్నాం. కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా రాష్ట్రానికి రూ.10 వేల కోట్లు కూడా రావటం లేదు. రాష్ట్ర వాటా నిధులు ఇవ్వకపోవడం వల్లే కేంద్రం నుంచి సరైన నిధులు రావడం లేదు. ఇకపై మేం రాష్ట్రం నుంచి ఇవ్వాల్సిన వాటా నిధులు ఇస్తాం.

**సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం**

పదేళ్లలో సాగునీటి సమస్య తీరలేదు. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం నిర్మించినా ఉపయోగం లేకుండా పోయింది. మేడిగడ్డ వద్ద వచ్చిన నీరు వచ్చినట్లే పోతోంది. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసి ఉంటే నల్గొండ జిల్లాకు సాగునీరు అందేది. రాజీవ్, ఇందిరాసాగర్‌లను నిర్లక్ష్యం చేశారు. ప్రాజెక్టులను మేము పూర్తి చేస్తాం.

**అవసరమైతే ఓఆర్ఆర్ లీజును రద్దు చేస్తాం**

ప్రభుత్వం దిగిపోయే ముందు ఓఆర్ఆర్‌ను వేలం వేసుకుని 30 ఏళ్లపాటు వచ్చే ఆదాయాన్ని ఒక్క ఏడాదిలోనే తీసుకున్నారు. ఆ లీజుపై విచారణ చేయిస్తాం. అవసరమైతే రద్దు చేస్తాం. పదేళ్లలో ఆరోగ్యశ్రీపై కేవలం రూ.4,320 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఈ ప్రభుత్వం ఏడాదికే రూ.1,063 కోట్లు కేటాయించింది. ఎస్సీ సబ్‌ప్లాన్‌కు రూ.33,124 కోట్లు, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు రూ.17,056 కోట్లు, బీసీ సబ్‌ప్లాన్‌కు రూ.10,028 కోట్లు, మైనార్టీల సబ్‌ప్లాన్‌కు రూ.3,002 కోట్లు కేటాయించాం.

**విద్యుత్‌పై అబద్ధాలు**

విద్యుత్‌పై భారాసవి అబద్ధాలు.. తప్పుడు లెక్కలు. గత పదేళ్ల కంటే అధిక విద్యుత్‌ను సరఫరా చేస్తున్నాం. నిరంతర విద్యుత్‌ను కొనసాగిస్తాం. గత ప్రభుత్వం భారీగా అప్పులు చేసినా విద్యుత్ అభివృద్ధి లేదు. సౌరవిద్యుత్ కేవలం ఒక మెగావాట్ మాత్రమే పెరిగింది. సామాజిక మాధ్యమాల ద్వారా ప్రభుత్వంపై దుష్ప్రచారం జరుగుతోంది" అని భట్టి అన్నారు.

**గడీల మధ్య మేం నిర్ణయం తీసుకోం**

**మండలిలో డిప్యూటీ సీఎం భట్టి**

ఈనాడు, హైదరాబాద్: 'గత ప్రభుత్వం రైతు బంధు కింద కొండలు, గుట్టలకు, స్థిరాస్తి వ్యాపారం చేసేవారికి దాదాపు రూ.20 వేల కోట్ల నుంచి రూ.24 వేల కోట్లు ఇచ్చారన్న సమాచారం వచ్చింది. పూర్తి సర్వే చేయిస్తున్నాం. వ్యవసాయం చేసే వారికే రైతుభరోసా ఇవ్వాలన్నది మా ఆలోచన. కొండలు, గుట్టలకు కూడా ఇవ్వాలని మీరంటే(భారాసను ఉద్దేశించి) సభలో చర్చ పెడతాం. ప్రజలనూ పథకం గురించి అడుగుతాం. నాలుగు గోడల నడుమ, గడీల మధ్య మేం నిర్ణయం తీసుకోం' అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం వాయిదాపడ్డ మండలి రాత్రి 9.30 గంటలకు తిరిగి ప్రారంభమై 10.30 గంటలకు ముగిసింది. బడ్జెట్‌పై సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మిస్తే గ్రావిటీతోనే నీళ్లు వస్తాయనీ.. ఈ సంవత్సరమే అక్కడ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. "4-12వ తరగతి వరకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభిస్తాం. ఇంటి నుంచే రావాలనుకునే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పిస్తాం. హైదరాబాద్ అంతా కాలుష్యం లేని బస్సులు నడిపిద్దామని సీఎం అంటున్నారు. బతుకమ్మ చీరలను గత ప్రభుత్వ హయాంలో సూరత్‌లో కిలోల చొప్పున కొనుగోలు చేశారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE ENABLE NOTIFICATION

విజేత
ఆదివారం 28 జూలై 2024
హైదరాబాద్


## భాష్యం స్కూల్లో ఘనంగా తల్లిదండ్రుల దినోత్సవం




అక్షర విజేత, గోపాలపురం,
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి మండలందేవరపల్లి భాష్యం స్కూల్ నందు తల్లిదండ్రుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో కలసి వినోదభరిత ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ చేసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పి. పేరయ్యనాయుడు మాట్లాడుతూ తల్లిదండ్రులను పూజించడం భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లో భాగమని, తల్లి తన ప్రాణాలను పణంగా పెట్టి పిల్లలకు జన్మనిస్తే తండ్రి తనసంతోషాలను త్యాగంచేసి పిల్లల సంతోషమే తనసంతోషంగా భావిస్తారని, అటువంటి తల్లిదండ్రులను విలువను పిల్లలకు తెలియజెప్పేందుకు తల్లిదండ్రుల దినోత్సవాన్ని భాష్యం స్కూల్లో నిర్వహిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో భాష్యం జోనల్ ఇంఛార్జి వి. ఆంజనేయులు, చాంప్స ప్రిన్సిపల్ షేక్ షబానా, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎం ఐ ఎస్, సి ఆర్ పి ల సమస్యలు వెంటనే పరిష్కరిస్తాం..

### పి ఆర్ టి యు వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి.





అక్షర విజేత /మరికల్ /ధన్వాడ:
మరికల్ మండల కేంద్రంలో ని బాలుర ఉన్నత పాఠశాలకు పి ఆర్ టి యు వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి వచ్చిన సందర్భంగా సిఆర్పి శివ కుమార్ సమగ్ర శిక్ష ఉద్యోగుల యొక్క సమస్యలను విన్నవించడం జరిగింది.అలాగే ఈ మధ్యనే హర్షవర్ధన్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగుల కు ప్రాతినిధ్యం వహిస్తూ వీరికి మాట ఇచ్చినాము కాబట్టి వీరిని రేగులరైస్ చేయాలని టీఓ అంతవరకూ ఎంటిఎస్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వారు కోరిన సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ విషయమై మాట్లడుతూ వీలైనంత తొందరగా సమస్యలు తీరుతాయి.అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ ప్రవీణ్, సి ఆర్ పి లు శివకుమార్ మరియు అరుణ తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ ని సన్మానించిన రేషన్ డీలర్ల సంఘం



అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
మరికల్ మండల కేంద్రంలో రైతు వేదిక దగ్గర నూతనంగా వచ్చిన తహసిల్దార్ జమిల్ ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మాన కార్యక్రమం నిర్వహించిన మండల రేషన్ డీలర్లు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనిక అధికారి గుండా మధుసూదన్ రావుకు ఘనసన్మానం ..

**ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామం చెందిన .**

**గుండా నాగేశ్వరావు ఒక్క చిన్న కారు రైతేనా**

**వారి కుటుంబంలో జన్మించిన ఆణిముత్యం**

**దేశ సేవలో అంచల అంచలు గా ఎదిగి తన ప్రతిభ చూపిన.**

**దేశ మాజీ సైనిక అధికారి డాక్టర్,**

**గుండా. మధుసూదన్ రావు**

అక్షర విజేత నేలకొండపల్లి
సుదీర్ఘ కాలం పాటు దేశ సైన్యంలో విధులు నిర్వహించి,విరమణ అనంతరం సమాజానికి వారు చేస్తున్న సేవలకు గుర్తింపుగా కార్గిల్ విజయ్ దివాస్. సందర్భంగా ఖమ్మం జిల్లా సైనిక సంక్షేమ శాఖ వారు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైనికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వారి సేవలను



కొనియాడారు. మధుసూదన్ రావు చేస్తున్న సామాజిక సేవను వారు ప్రత్యేకంగా అభినందించారు..

## 16 వ రోజుకు చేరిన ఆర్ఆర్ఆర్ కొండపోచమ్మ కాలువ పోరాటం

### ధర్నాలో పాల్గొని మద్దతు ప్రకటించిన బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జి తాళ్ళ జనార్ధన్ గౌడ్సామాజిక కార్యకర్త కె.పవన్ కుమార్

అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
ఆర్ఆర్ఆర్ కొండపోచమ్మ కాలువ పోరాటం 16 వ రోజుకు చేరింది. నర్సాపూర్ రైతులు ఈ రెండు ప్రాజెక్టుల వల్ల తమ భూములను కోల్పోతున్నామని ఆరుగాలం వ్యవసాయం చేసుకునే తనకు బ్రతుకు తెరువు కష్టం అవుతున్నాదని రైతులు నిరసనలు చేస్తున్నారు. అయితే శనివారం నాడు బహుజన సమాజ్ పార్టీ నేతలు, సామాజిక ఉద్యమ కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బి ఎస్పి నియోజకవర్గ అధ్యక్షుడు తాళ్ళ జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ 16 రోజుల నుండి రైతులు ధర్నా చేస్తుంటే అధికారులు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. వివిధ ప్రాజెక్టుల వల్ల భూములు కోల్పోతున్న రైతులకు భూములకు భూమి బదులుగా ఇవ్వాలని లేదంటే ప్రస్తుత మార్కెట్ రేట్ ప్రభుత్వ రేటు కాకుండా బయట భూముల ధరలు ఏవిదంగా ఉన్నాయో దాని ప్రకారం భూమూలకు విలువ కట్టి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం సామాజిక ఉద్యమ కార్యకర్త కె. పవన్ కుమార్



మాట్లాడుతూ రైతులు చేస్తున్న పోరాటానికి తాను అండగ ఉంటామని భరోసా ఇచ్చారు ప్రభుత్వం వెంటనే కల్పించుకొని రైతుల సమస్యలు పరిస్కారం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీలు గొప్ప.. బడ్జెట్ చిప్ప..!

**-అనేక సంక్షేమ రంగాలకు బడ్జెట్ నిరాశపరిచిందని.**

**-బడ్జెట్లో కాంగ్రెస్ నమ్మించి మోసం చేసింది.**

**-వనపర్తి తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్.**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
వనపర్తి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా ఆరు గ్యారెంటీల హామీలతో ప్రభుత్వం ఏర్పడిన బడ్జెట్ కేటాయింపులు మాత్రం చిప్ప ఏర్పాటు చేసిందని ఎన్నికల్లో గెలిచేందుకు 420హామీలు ఇచ్చారు. బడ్జెట్ కేటాయింపులు మరిచారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్. అన్నారు విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక పూర్తిస్థాయి బడ్జెట్ ఈనెల 25న ప్రవేశపెట్టగా. అనేక సంక్షేమ రంగాలకు బడ్జెట్ కేటాయించకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో పేర్కొన్న ఉపాధి పని దినాలు 100నుంచి 150 కి పెంచుతామని రోజు కూలి 400 చెల్లిస్తామని. భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12,000 భరోసా అందిస్తామని. బడ్జెట్లోకేవలం 902కోట్లు నిధులుమాత్రమే వెచ్చించి%శీ%దని విమర్శించారు. ప్రజా పాలన లో భూమి లేని పేదలు పెట్టుకున్న దరఖాస్తు ల ఆధారంగా నిధులుపెంచా లని.అదేవిధంగా ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్ల నిర్మాణాలకు 22500 కోట్లు అవసరం ఉండగా ఈ బడ్జెట్లో కేవలం. 8424 కోట్లు కేటాయించడం ఏమాత్రం సరిపోవని అన్నారు. చేయూత పథకం కింద అన్ని రకాల ఆసరా పెన్షన్లను రెట్టింపు చేస్తామన్న హామీకి ఈ బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని దుయ్యబట్టారు.పాలమూరు యూనివర్సిటీ160 కోట్లు ప్రతిపాదనలు పంపితే 12 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. మహిళల ను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రతినెల మహిళల అకౌంట్లోకి నేరుగా 2500.జమ చేస్తామన్న హామీకి కూడా నిధులు కేటాయించకపోవడం మహిళల పట్ల వివక్ష చూపినట్లుగా అర్థమవుతున్నదని అన్నారు. కౌలు రైతులకు కూడా ఏడాదికి15000 ఇస్తామన్న నేటికీ కౌలు రైతులకు గుర్తింపుకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో కౌలు రైతులువిస్మయం వ్యక్తం చేస్తున్నారని ఆందోళన వెలిబుచ్చారు. ఈ విధంగా కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో 420 హామీలను ఇచ్చి అత్యధిక హామీలకు సరిపడా నిధులను ఈ బడ్జెట్ లో కేటాయించకపోవడంతో. హామీల పట్ల ఉన్న శ్రద్ధ అమలులో బడ్జెట్ లేకపోవడం. కేవలం ఎన్నికల్లో గెలుపు కొరకే హామీలు ఇచ్చిన విధంగా ప్రజలకు అర్థమవుతుందని వివరించారు కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోసించి. ఉపాధి ఇందిరమ్మ ఇండ్లు కౌలు రైతులు భూమిలేని కూలీలకు ఆసరా పెన్షన్లు రెట్టింపు మహిళల ఆర్థిక భరోసా తదితర పథకాలకు ప్రాధాన్యత నిస్తూ బడ్జెట్ కేటాయింపు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఆర్యన్ నాగరాజు .శేఖర్ హన్మంతు విజయ్.శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి

అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
నర్వ మండలం లంకాల గ్రామం లో గత గణేష్ చవితి ఉత్సవాలలో పూజా కార్యక్రమాల కు వచ్చిన మా గ్రామానికి ఐమాస్ లైట్లు కావాలని లంకాల గ్రామ ప్రజలు కోరగా ఐదు కూడలిలలో ఐదు ఐమాస్ లైట్ల ను దాదాపు ఐదు లక్షల విలువ గల తన సొంత నిధుల తో ఏర్పాటు చేసిన శ్రీ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ని గ్రామ ప్రజలు పార్టీలకు అతీతంగా స్వాగతించి తన వెంట కదిలి గ్రామం లో అన్ని కుడలిలలో లైట్లు ప్రారంభించిన శ్రీ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి గారికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు జి.లక్ష్మా రెడ్డి,ప్యాట వెంకట్ రెడ్డి,బ్రమ్మానంద రెడ్డి,రత్నాకర్ రెడ్డి, రామకృష్ణ,బాలస్వామి,విజయ్,యది రెడ్డి,అజిత్ రెడ్డి,మరియు బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కృష్ణా





రెడ్డి, శ్రీధర్ శెట్టి, మండ్ల శ్రీనివాస్, డోకుర్ కృష్ణయ్య, డోకుర్ రవి, చిన్న కిష్టన్న,మహీందర్, షఫీ,కాంగ్రెస్ పార్టీ





నాయకులూ రామ్ రెడ్డి, కృష్ణ,మొల్ల బాబు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

విజేత
ఆదివారం 28 జూలై 2024
హైదరాబాద్
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION


## కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక



అక్షర విజేత, కొమురవెల్లి: డీసీసీ జనగామ అధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సమక్షంలో మండల పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులు, కార్యదర్శులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికైన వారు లింగంపల్లి శ్రీనివాస్ కొమురవెల్లి ఉపాధ్యక్షులు, కాయిత శ్రీనాథ్ ఐనాపూరు ఉపాధ్యక్షులు, సానాది భాస్కర్ లెనిన్ నగర్ ప్రధాన కార్యదర్శి, బుడిగె బిక్షపతి గురువన్నపేట ప్రధాన కార్యదర్శి, జంగాని రవి మర్రిముస్త్యాల కార్యదర్శి, స్వాములపల్లి రమేష్ కొమురవెల్లి కార్యదర్శి, వెంకి కనకయ్య పోసాన్ పల్లి కార్యదర్శి, కంకనాల ప్రవీణ్ తపాస్పల్లి కార్యదర్శి, పంజాల మల్లేశం కిష్టంపేట కార్యదర్శి, చెట్టిపల్లి విజేందర్ రెడ్డి రాంసాగర్ కార్యదర్శి, బండి వెంకటేష్ గౌరాయపల్లి కార్యదర్శి.

## రిలయన్స్ స్మార్ట్ బజార్ మాల్ ప్రారంభించిన ఎమ్మెల్యేలు మద్దిపాటి, ముప్పిడి ,





అక్షర విజేత గోపాలపురం
గ్రామీణ ప్రాంతాల్లో రిలయన్స్ స్మార్ట్ బజార్ మాల్ ఏర్పాటు చేయడం గ్రామీణ ప్రాంతంలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఉంటాయని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం నల్లజర్ల గ్రామంలో కోర కన్నయ్య, షాపు నందు రిలయన్స్ స్మార్ట్ బజార్ మాల్ ను శనివారం నాడు ఎమ్మెల్యేలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఇటువంటి మాల్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు, వినియోగదారులకు నాణ్యత కలిగిన సరుకులను అందించి, వారి అభిమానాన్ని పొందాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో దేశం నాయకులు య లమటి శ్రీనివాస్, యద్దనపూడి ధర్మరాజు, పసుమర్తి రతీష్, వల్లూరి సత్తిపండు, ఏలేటి సత్యనారాయణ (జే డి) తదితరులు పాల్గొన్నారు.

## ఆగష్టు 15 నుంచి ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలి పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగనవార్ వెల్లడి

అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :
ఆగస్టు 15 నుంచి ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని పోలీస్ కమీషనర్ వెల్లడి కల్మేశ్వర్ సింగనవార్ అన్నారు. నిజామాబాద్ పోలీసు కమీషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో ఆగష్టు 15



తరువాత ద్విచక్ర వాహనాదారులు తమ వ్యక్తిగత రక్షణ నిమిత్తం తప్పక హెల్మెట్ ధరించాలని, అదేవిధంగా హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుదని అన్నారు.

## తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన సిఆర్పిఎఫ్ జవాన్ పుట్ట పవన్ కు పోలీస్ మోడల్ ఫర్ గ్యాలరీ అవార్డు





అక్షర విజేత నంగునూరు:-
నంగునూర్ మండల్ తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన సిఆర్పిఎఫ్ జవాన్ పుట్ట పవన్ కుమార్ కు సిఆర్పిఎఫ్ వ్యవస్థాపక దినం సందర్భంగా న్యూఢిల్లీలోని సిఆర్పిఎఫ్ ఇన్స్టిట్యూషన్లలో అవార్డు అందించారు ఫిబ్రవరి 9 తేదీ 2020 రోజున సిఆర్పిఎఫ్ 204 కోబ్రా ద్వారా కుంబింగ్ ఆపరేషన్ చేశారు గ్రామం ఇరాపల్లి బీజాపూర్ ఛత్తీస్గఢ్ క్షేత్రంలో నక్సల్ ద్వారా ఎన్కౌంటర్ జరిగింది అందులో ముగ్గురు సైనికులు అమరులయ్యారు ఆరు గురు సైనికులు గాయపడ్డారు ఇందులో మన తెలంగాణ వాసులైన పుట్ట పవన్ కుమార్, పవర్ పాండురంగ గాయాలపాలు అయ్యారు రాష్ట్రపతి ద్వారా గణతంత్ర దినోత్సవం 15 ఆగస్టు 2023 రోజు 8 మంది సైనికులు కూ పోలీస్ మెడల్ ఫర్ గ్యాలరీ అవార్డు ను అమలు చేశారు అందులో మన తెలంగాణ వాసులైన సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయపల్లి గ్రామంనికి చెందిన జవాన్ పుట్ట పవన్ కుమార్, అదిలాబాద్ జిల్లాకు చెందిన జవాన్ పవర్ పాండురంగ లకు 27జులై 2024 86వ సిఆర్పిఎఫ్ వ్యవస్థాపక దినం సందర్భంగా యూనియన్ హెూం సెక్రటరీ అజయ్ కుమార్ బల్ల సిఆర్పిఎఫ్ బిజీపి అనీష్ దయాల్ సింగ్ లు పోలీస్ మెడల్ ఫర్ గ్యాలరీ అవార్డును,మూమెంట్ ను జవాన్లకు అందించారు

## రేషన్ కార్డుల ప్రక్రియను మొదలుపెట్టాలి

**ఏటి ఆంజనేయులు**
**కంటెస్టెండ్ ఎంపీ మెదక్ పార్లమెంట్**
**సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ఉపాధ్యక్షులు**



నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో మెదక్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేసిన ఏటి ఆంజనేయులు గారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో రాష్ట్రంలోని ఏ ఒక్క గ్రామానికి కూడా కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వడం లేదని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల పట్ల వివక్ష చూపి ప్రభుత్వ పథకాలకు అర్హులు కాకుండా చేసిందని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని ఇన్ని రోజులు అవుతున్న ఇప్పటివరకు కొత్త రేషన్ కార్డుల ఊసులేదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గ్యారంటీలలో రేషన్ కార్డుల గ్యారంటీ ప్రక్రియను ఎందుకు ప్రారంభించడం లేదని గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇచ్చే ఆలోచన లేకుంటే రాష్ట్రంలోని కొత్తగా వివాహం చేసుకున్నవారు అలాగే రేషన్ కార్డులో నమోదు చేసుకొని పేరులు ఇంకా రేషన్ కార్డులలో నమోదు చేసుకునే ప్రక్రియను మొదలు పెట్టనట్లయితే రాష్ట్రంలోని ఎంతోమంది కుటుంబాలు తినడానికి తిండి లేక ప్రభుత్వ పథకాలకు అందుబాటులో లేక వారు ఎన్నో అవస్థలు పడుతున్నారని అన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రజల పట్ల చిత్తశుద్ధితో రేషన్ కార్డుల ప్రక్రియను ప్రారంభించాలని అన్నారు

## చింతల హనుమాన్ దేవాలయంకు బీ టి రోడ్డు మరిచారు

**తక్షణమే బి టి రోడ్ ఏర్పాటు చేయాలి.**

**అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించాలి.**

**వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రామ.**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
వనపర్తి పట్టణంలో చిట్యాల రోడ్ లో చింతల హనుమాన్ దేవాలయం బి టి రోడ్డు మరిచారని తక్షణమే బి టి రోడ్డు ఏర్పాటు చేయాలని ఆర్చి దగ్గర రోడ్డు వెడల్పులో ఎత్తు పెరగడం వలన హనుమాన్ టెంపుల్ వెళ్లే రోడ్డు ఇబ్బందికరంగా మారిందని భక్తులు వర్షాకాలంలో ఆర్చి దగ్గర రోడ్డు సరిగా లేక బండి స్కిట్ అవుతుందని భక్తులకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని తక్షణమే అధికారులు బి టి రోడ్డు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం బీటీ రోడ్డు వేయకుండా వదిలి వేశారని వర్షం వస్తే మట్టి రోడ్డు గుంతలు ఏర్పడి దేవాలయంలోకి భక్తులు వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొంటారు వెంటనే మున్సిపల్ కమిషనర్ అధికారులు కానీ మున్సిపల్ చైర్మన్ స్పందించి లేదా వనపర్తి ఎమ్మెల్యే తూడీ మేఘారెడ్డి తక్షణమే స్పందించి బీటీ రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్ ను కలిసిన సిర్పూర్ ఎమ్మెల్యే



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
హైదరాబాద్ లోని డీజీపీ కార్యాలయంలో ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్ ను సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనక పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు తీసుకుంటున్న చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పార్టీ నాయకులు,తదితరులున్నారు

## గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ ఆధ్వర్యంలో సే నో టు డ్రగ్స్ .






అక్షర విజేత పటాన్చెరు
పటాన్చెరు నియోజకవర్గం పటేల్ గూడా గ్రామ పరిధిలో ఉన్న ఇష్ట కళాశాల ఆధ్వర్యంలో సే నో టు డ్రగ్స్ అనే కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హాజరై విద్యార్థులు చిన్న వయసులో డ్రగ్స్ కు బానిసై విలువైన తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేస్తున్నారని బల్మూరి వెంకట్ అన్నారు,
ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా వేదికగా డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి విద్యార్థి ముందుకు వచ్చి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు, డ్రగ్స్ నిర్మూలనకు ఇష్ట కళాశాల యజమాన్యం విద్యార్థులు చేస్తున్న కృషి అభినందనీయమని బల్మూరి వెంకట్ అన్నారు.
ఈ కార్యక్రమంలో ఇష్ట గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ కార్తీక్ కోట, అకాడమిక్ డీన్ ప్రేమ్ కుమార్ ,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పటాన్చెరులో ర్యాలీగా డ్రగ్స్ నిర్మూలనకు అవగాహన కల్పించారు.

## మూడో రోజు కొనసాగుతున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల నిరసన



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమ్మె శనివారం నాటికి మూడో రోజు చేరుకుంది. ఈ సందర్భంగా కాగజ్ నగర్ పట్టణంలోని సర్ సిల్క్ జగ్జివరావు చౌక్ వద్ద కార్మికులు తమ నిరసనను తెలియజేశారు. కార్మికులు మాట్లాడుతూ. పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వం స్పందించని పక్షంలో ఆందోళనలు ఉధృతంగ చేస్తామని హెచ్చరించారు. కార్మికులకు సీపీఎం నాయకులు తమ మద్దత్తు పలికారు.

## జక్కంపూడి కృష్ణమూర్తి పార్థివ దేహానికి నివాళులర్పించిన తుమ్మలు



అక్షర విజేత ఖమ్మం:-
తల్లాడ మండలం బుల్లిపాడు జక్కంపూడి కృష్ణమూర్తి ఈరోజు పరమపదించిన విషయం తెలుసుకొని వారి పార్థివ దేహానికి పూలమాలవేసి,నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు .ఈ కార్యక్రమంలోరాష్ట్ర గిడ్డంగిల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరావు జిల్లా అధ్యక్షులు పువ్వాల్లా దుర్గాప్రసాద్, తుపాకుల ఎలగొండ స్వామి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సేవా పుస్తకాలు నవీకరించండి.



అక్షర విజేత,ప్యాపిలి:
మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల యొక్క సేవా పుస్తకాలు అప్డేట్ చేయాలని మండల విద్యాధికారి వెంకటేశ్వర నాయక్ కి యుటిఎఫ్ నంద్యాల జిల్లా సహాధ్యక్షులు శాంతి ప్రియ,జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి,సీనియర్ నాయకులు అబ్దుల్ లతీఫ్,మండల శాఖ అధ్యక్షులు కృష్ణా నాయక్ స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవా పుస్తకంలో కుటుంబ సభ్యుల వివరాలు, ఏపిజిఎల్ఐ,పిఎఫ్,జిఐ ఎస్,ఉద్యోగుల ఆరోగ్య పథకం తదితర వివరాలు పొందుపరచాలని అదేవిధంగా మెడికల్ లీవులు,సంపాదిత సెలవులు అప్డేట్ చేయాలని కోరారు.విద్యాధికారి మాట్లాడుతూ రెండు వారాల్లోగా అన్ని వివరాలు నమోదు చేస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో మండల సహాధ్యక్షులు రమేష్ నాయుడు,మండల సీనియర్ నాయకులు నెల్లూరప్ప,శాంతి కుమార్,అంజనయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెఫీ అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం





అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
ఖమ్మం నగర బిసి నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం జలగం నగర్ లోని మెఫీ అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . అనాధాశ్రమంలో ఉన్న 55 మంది మానసికంగా ఎదుగుదల లేని పిల్లలకి స్వయంగా వడ్డించి వారి బాగోగులు తెలుసుకున్నారు . ప్రతి సంవత్సరం పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఆ భగవంతుని కృపతో మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహిస్తానని కన్నం ప్రసన్న కృష్ణ తెలిపారు .

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో వేడుకగా బోనాల సంబురం

**-బోనాలతో, పోతురాజుల విన్యాసాలతో వేడుకలు.**

**- అమ్మవారికి బోనాలు సమర్పించిన విద్యార్థులు.**





అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలైన బోనాల సంబురాన్ని ఖమ్మం నగరంలో స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం వేడుకగా నిర్వహించారు. కొత్త బోనాల మట్టి కుండలో నైవేద్యాన్ని వండి బోనాల కుండపై ప్రమిదను ఉంచి బోనాల కుండలతో వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు పాఠశాలకు చేరుకున్నారు. బృందాలుగా బోనాలతో పాఠశాలకు చేరుకున్న విద్యార్థులు బోనాలు నెత్తిన పెట్టుకొని పురవీధులలో ప్రదర్శనగా అమ్మవారి గుడి వద్దకు చేరుకున్నారు. పాఠశాల విద్యార్థులు పోతురాజు వేషధారణలో ప్రత్యేక అలంకరణతో చేతిలో చంద్రకోల పట్టుకొని బోనాల ప్రదర్శనకు ముందు నడిచారు. సాంప్రదాయ దుస్తుల్లో బోనాలతో ఉన్న విద్యార్థులు , పాఠశాల ఉపాధ్యాయినీలు అమ్మవారికి బోనాలను సమర్పించారు. ప్రత్యేకంగా సెట్టింగ్ లో అమ్మవారిని ఉంచి చుట్టూ బోనాలతో ప్రదక్షిణలు నిర్వహించి అమ్మవారికి బోనాల మొక్కలు చెల్లించారు. బోనాలు నెత్తిన పెట్టుకున్న ఉపాధ్యాయినీలు ప్రదర్శనలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు సమర్పించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా బోనాల సంబురాలు లో పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్సాహంగా గడిపారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని బోనాల వేడుకలు ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. ప్రపంచంలోనే తెలంగాణ బోనాల వేడుకకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను పాఠశాల విద్యార్థులకు తెలియజేసేందుకే పాఠశాలలో బోనాల వేడుకలు , బతుకమ్మ ఉత్సవాలు తదితర తెలంగాణ ప్రత్యేక పర్వదినాలను జరుపుతున్నామని కృష్ణ చైతన్య పేర్కొన్నారు. తరతరాలుగా మన రాష్ట్ర సంస్కృతి లో భాగమైన బోనాల వేడుకల సాంప్రదాయాన్ని కొత్త తరం కూడా విశిష్టతను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు మన రాష్ట్ర ప్రత్యేక సంబురాలు గురించి తమ పిల్లలకు తెలియజేసి సాంప్రదాయాల నిర్వహణలో భాగస్వాములు అయ్యేలా శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

**విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు..**

**స్పెషల్ ఆఫీసర్ హరికిషన్..**



అక్షర విజేత,పెద్ద శంకరంపేట్:
గ్రామాల్లో పారిశుద్ధ నిర్వహణపై దృష్టి సాధించి పారిశుధ్య సమస్యలు రాకుండా చూడాలని పెద్ద శంకరంపేట మండల స్పెషల్ ఆఫీసర్ హరికిషన్ అధికారులకు సూచించారు.. శనివారం పెద్ద శంకరంపేట కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభ సమావేశంలో గ్రామ పంచాయతీలో జరుగుతున్న పనులను పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు.. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.. రోడ్లపై మురికి నీరు ప్రవహించకుండా చూసుకోవాలని గుంతల్లో నీటి నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలని ఎప్పటికప్పుడు దోమలు మందులు పిచికారీ చేయాలన్నారు.. పరిసరాల పరిశుభ్రత ఆరోగ్య నియమాలపై ప్రజలకు అవగాహన పెంచాలన్నారు.. తడి పొడి చెత్తను వేరువేరుగా డంపియార్డ్లకు తరలించాలని అన్నారు.. సమావేశానంతరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం పథకాన్ని పరీక్షించారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గ్రెసి బాయ్, మండల్ నోడల్ అధికారి వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి వెంకట రాములు వివిధ శాఖల సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాధనం వృధా ఎమ్మెల్యే జరా చూడు సార్..?

**హరిజనవాడ అంటే చిన్నచూపా..!**

**కాంట్రాక్టర్ అలసత్యం కందకంలో పిచ్చి మొక్కలు**

**అటువైపు చూడని పాలకులు ప్రజాప్రతినిధులు**

**పాము తేలు పిచ్చి మొక్కలతో ప్రజలు ఇబ్బందులు.**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎందరో పాలకులు వచ్చిన హరిజన వాడలో పరిస్థితల తీరు తేనెలు మారవా. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కాంట్రాక్టర్ ఆలస్యం వల్ల ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా వనపర్తి జిల్లా కేంద్రంలో గత ఎన్నో సంవత్సరాల క్రితం 21 వార్డ్ హరిజన వాడలో కందకంలో నిర్మిస్తున్న సమీకృత కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులు పునాదుల తోనే నిలిచిపోయాయి నూతనంగా గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దళితవాడ సమస్యలు మీకు పట్టవా మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం ఎమ్మెల్యే పట్టింపు లేకపోవడంతో కోట్ల రూపాయల ప్రజాధనం వృధాగా మారింది ఇప్పటికైనా ఎమ్మెల్యే
దాదాపు కోటి 26 లక్షల నిధులతో మొత్తం 143 షాపులను నిర్మించవలసి ఉండగా కాంట్రాక్టర్ పునాది పిల్లర్ దశ వరకు పూర్తి చేసి బిల్లులు రావడం లేదని పనులు నిలిపివేశారు. దాంతో ఇప్పుడు అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన షెడ్లు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారింది. నిత్యం మందు బాబులు ఆగడాలు పెరగడంతో చుట్టు పక్కల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షకాలం కావడంతో పిచ్చి మొక్కలు పెరిగి కుక్కలు, పందులు, పాములుతో చుట్టు పక్కల ఉండే ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. పెరిగిన పిచ్చి మొక్కలతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెరిగిన పిచ్చి మొక్కలతో విష పురుగులు వస్తాయని తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మున్సిపల్ కమిషనర్, చైర్మన్, కౌన్సిలర్ స్పందించి పిచ్చి మొక్కలను తొలగించాలని స్థానిక ప్రజలు కోరారు . వర్షానికి పాములు రెండు రోజుల క్రితం ఒక పాము ఇంటిలోకి వచ్చిందనితెలిపారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
STAY CONNECTED
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
ఆదివారం 28 జూలై 2024

## కేంద్రీయ విద్యాలయంలో అదనపు సెక్షన్ మంజూరుపై ఎంపీ హర్షం

**. . . కొనసాగుతున్న ఎంపిక ప్రక్రియ**
**. . . ఎంపీ కి ధన్యవాదములు తెలిపిన వీఎంసీ కమిటీ సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు**




అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి : కేంద్రీయ విద్యాలయ నిజామాబాద్ లో 1వ తరగతిలో అదనపు సెక్షన్ మంజూరుకై సహకరించాలని గత రెండు నెలల క్రితం వీఎంసీ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురిని కోరడం , ఆ వెంటనే అదనపు సెక్షన్ మంజూరికై అనుమతులు ఇవ్వాలని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ని కోరిన సంగతి తెలిసిందే. ఇట్టి విజ్ఞప్తిపై మంత్రి, కేంద్రీయ విద్యాలయ ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించి 1వ తరగతిలో అదనపు సెక్షన్ మంజూరుకు ఇటీవల అనుమతి ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో సంబంధిత విద్యాలయ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేసి , అడ్మిషన్ల ప్రక్రియని మొదలుపెట్టారు. అడ్మిషన్ల కొరకు మొత్తం 132 దరఖాస్తులు స్వీకరించామని, కేంద్రీయ విద్యాలయ నియమ నిబంధనలకు అనుగుణంగా , ఈనెల 22 వ తేదీన లాటరీ పద్ధతిన అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించామన్నారు. ఎంపికైన విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రస్తుతం కొనసాగుతుందని, మరో వారం రోజుల్లో తరగతులు ప్రారంభమవుతాయని విద్యాలయ అధికారులు వెల్లడించారు. కాగా ప్రపోసల్స్ పంపడంలో ఆలస్యమైనప్పటికీ , అదనపు సెక్షన్ మంజూరుకు సహకరించినందుకు వీఎంసీ సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు ఎంపీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పిఆర్టీయూలో సభ్యత్వమే ఒక వరం



అక్షర విజేత మరిపెడ:–
పిఆర్టీయూలో సభ్యత్వమే ఒక వరం అని పిఆర్టీయూ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి అన్నారు.పిఆర్టీయూ సభ్యత్వ నమోదు పక్షోత్సవాల ముగింపు సందర్భంగా ఎల్లంపేటలో ఆయన మాట్లాడుతూ పిఆర్టీయూ సంఘం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు గండి కరుణాకర్,సంఘ బాధ్యులు గుర్రం వెంకన్న,వి.వెంకటయ్య,గుగులోతు.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ లైన్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ




అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ నగరంలోని ఫ్యూచర్ లైన్ కిడ్స్ పాఠశాలలో బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ప్రియాంక, స్వప్న మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ మహిళ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే పండుగ కావున విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ సంస్కృతిక ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో బోనాల పండుగ ఆషాడ మాసంలో నిర్వహించడం ప్రత్యేక సంప్రదాయం. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లత, సుమలత, గౌతమి, జమున, సంధ్యారాణి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఊర పండగ ఔన్నత్యాన్ని, ఇందూరు సంస్కృతి సాంప్రదాయాలను అద్దం పట్టేలా బోనాల పాట

**. . . సర్వ సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో పాట ఆవిష్కరణ**





అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి : ఊర పండగ ఔన్నత్యాన్ని, ఇందూరు సంస్కృతి సాంప్రదాయాలను అద్దం పట్టేలా ఊర పండగ పాటను కర్క రమేష్ రచించి పాడడం అభినందనీయని సర్వసమాజ్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం సిర్ణపల్లి గడిలో బోనం ఎత్తింది తల్లి చూడు.. బోనం తీసింది చెల్లి చూడు..!! బోనం ఎత్తింది అమ్మ చూడు.. బోనం తీసే పెద్దమ్మ చూడు. “ఊర పండగ ఊరంతా పండగ” అనే ఆడియో పాటను కర్క రమేష్ రచించి గానం చేయగా, సహ గాయకులు మహేందర్, సింగరాయి పల్లి సాయిలు, చిట్టి బాబు, కోరస్ గణేష్, గోపాల్, సంగీతం మాడ బోయి ఆంజనేయులు అందించారు. ఈ పాటకు సర్వ సమాజ్ కమిటీ ఇందూరు సహకారం అందించారు. ఈ పాటను శనివారం సిర్ణ పల్లి గడిలో సర్వసమాజ్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి బంటు రాజేశ్వర్, ఊర పండగ కన్వీనర్ రామ్మూర్తి గంగాధర్, కో- కన్వీనర్ ఆదే ప్రవీణ్, కోశాధికారి పట్వారి కిషన్, నాయకులు నరాల రత్నాకర్, బాలకిషన్, స్వామి యాదవ్, లక్ష్మీనారాయణ, కళాకారులు ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్వ సమాజ్ అధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆనాడు సిర్ణపల్లి సంస్థానాధిషురాలు శీలం జానకీ బాయి ప్రజలను ప్లేగు వ్యాధి, గత్తర నుంచి కాపాడేందుకు ప్రజల సహకారంతో పండగను నిర్వహించడం జరిగిందని, ఊర పండగ చరిత్రను అందరికీ అర్థమయ్యే రీతిలో పాటను రచించి పాడిన కర్క రమేష్ కు సర్వ సమాజ్, నిజామాబాద్ ప్రజల పక్షాన అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. పండగ విశిష్టతను అమ్మవార్ల ప్రాముఖ్యతను తెలుపుతూ, ఈ పాటను రక్తి కట్టించడం జరిగిందన్నారు. ఈ పాటలో రమేష్ తో పాటు మహేందర్, చిట్టి బాబు, సాయిలు, గణేష్, గోపాల్ చక్కటి సహకారం అందించారన్నారు. ఈ పాటను ప్రతి ఒక్కరూ విని ఊర పండుగ విశిష్టతను తెలుసుకోవాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆనాడు పాటలు పాడి మెప్పించి, ఈరోజు ఇందూరు ప్రాముఖ్యతను నలుగు దిశల ప్రసరించేలా పాటలు పాడడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో మరెన్నో పాటలు పాడాలని కోరుకుంటున్నామన్నారు. ప్రధాన కార్యదర్శి బంటు రాజేశ్వర్, ఊర పండగ కన్వీనర్ రామ్మూర్తి గంగాధర్, కో. కన్వీనర్ అదే ప్రవీణ్ మాట్లాడుతూ.. ఇందూరు ఊర పండగ పాటను చక్కగా పాడి, ప్రజలందరికీ పండగ గొప్ప తనాన్ని తెలిసేలా చూపిస్తూ, అమ్మవార్లను కొలుస్తూ పాట రాయడం బాగుందని అన్నారు. ఈ పాట తో ఇందూరు ఊర పండగ వైభవం మరింత పెరిగేలా ఈ పాట చేసిందని అన్నారు. అతి తక్కువ సమయంలో ఈ పాటను రాసి సర్వ సమాజ్ తరుపున పాటను ఆవిష్కరించి, ప్రజలందరికీ బోనాల పండగ ప్రాముఖ్యతను తెలిపిన రమేష్ ను అభినందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పాటను విని ఆదరించాలని కోరారు. ఈ పాటను భిన్న ప్రతి ఒక్కరు తప్పకుండా భక్తి పరవశంతో ఊయలలూపుతారని అన్నారు.

# కాంగ్రెస్ అంటేనే రైతు సంక్షేమ రాజ్యం

**ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్**





అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధిలి
రైతుల కష్టనష్టాలను గూర్చి రైతు సమస్యలను తీర్చి వారికి అండగా నిలబడేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని కాంగ్రెస్ అంటేనే రైతు సంక్షేమ రాజ్యం అని ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అన్నారు.ఆలంపూర్ నియోజక వర్గ ప్రజలకు, రైతులకు జీవనాధారం అయిన ఆర్డీఎస్ కాలువ నీటిని కిందకు వదిలి రైతులకు ఖరీఫ్ సాగుకు నీళ్ళను అందించాలి అనే సంకల్పంతో అధికారులు రైతుల సమక్షంలో శనివారం సింధనూర్ వద్ద కాలువ లిఫ్ట్ ని పైకెత్తి ఆర్డీఎస్ కాలువకు ఆయన నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు సంక్షేమం కోరుకునే కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి పాలన లో రైతులకు పెద్దపీట వేశారని ఆయన అన్నారు.మల్లమ్మ కుంట పైన కూడా త్వరితగతిన వినియోగంలోకి తేవడానికి అధిష్టానంతో చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కిసాన్ కాంగ్రెస్ నాయకులు ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ,గ్రామస్తులు ,రైతులు పెద్ద యెత్తున పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు .

# బెకరీ షాపులో పరిమిత సమయం ఐపోయినా ఫుడ్ నీ విక్రయిస్తున్న షాపు యాజమాన్యం

**ముడుపులు మట్టి కతం ఎవరు ఎటు పోతే మాకేంటి**
**ఇలాంటివి జిల్లాలో ఎన్నో జరుగుతున్న సంబంధిత అధికారులు స్పందించడం లేరు**






అక్షర విజేత మరిపెడ:–
మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఫేమస్ బెకరీలో వాడకం సమయం ఐపోయినప్పటికి కేకులు,స్వీట్స్ విక్రయిస్తూ వినియోగదారుల జీవితాలతో చలగాటం ఆడుకుంటున్న ఫేమస్ స్వీట్స్ యాజమాన్యంపై తగిన రీతిలో చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్న వినియోగదారులు.ఇలాంటి సంఘటనలు జిల్లాలో ఎన్నో జరుగుతున్న చూసి చూడనట్టు వదిలేస్తున్న సంబంధిత అధికారులు. శనివారం స్థానిక ఫేమస్ బేకరీలో గుండగాని వేణు పుట్టినరోజు సందర్భంగా ఫేమస్ బేఖరీలో ఒక బర్తడే కేకు కొంతమంది కేకును ఖరీదు చేయగా ఆ కేకు వినియోగం సమయం దాటిపోవడంతో ఆ కేకు తిన్న వ్యక్తి అస్థ వ్యస్థతకు గురికావడంతో ఖరీదు చేసిన వ్యక్తులు శాపుకు వెళ్లి ప్రశ్నించడంతో మేము చూడలేక పోయినాము ఐతే ఏంటి ఇలాంటివి మాములుగా జరుగుతావి ఈ విషయంలో మీరు ఏమి చేయలేరు సంబంధిత అధికారులు అందరు మా చేతిలో ఉన్నారు మీరేమి చేయలేరు వచ్చినదారిలో వెళ్ళిపొండి లేనిచో మాకు సహకరిస్తున్న అధికారులను పిలుస్తాము మీరు ఎవరైనా పర్వాలేదు మాకు అన్ని విధాల సహాయ సహకారాలు ఉన్నాయి కాబట్టి మేము ఏమి చేసిన నడుస్తది అస్సలు మీరెవరు మమ్మల్ని అడుగటానికి అంటూ స్థానిక విలేకర్లపై దురుసుగా మాట్లాడుతూ మాకు అధికారుల సహకారాలు ఉన్నాయి మీరేమి చేయలేరంటూ మాట్లాడటంతో చేసేదేమీ లేక వినియోగదారులు వెళ్ళిపోయారు ఇలాంటి సంబంధిత జిల్లా అధికారుల దృష్టికి పోయినా స్పందించక పోవడంతో వినియోగదారులు ఏమీ చేయాలో తెలియని పరిస్థితిలో వినియోగదారులు.ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి షాపును సీజ్ చేసి ప్రజా జీవితాలకు భరోసా కల్పించాలని కోరుకుంటున్న స్థానిక మండల ప్రజలు మా సొమ్ముతో మేము కట్టిన పన్నులతో జీతాలు తీసుకుంటున్న అధికారులు అవినీతికి కొమ్ము కాస్తుండండంతో పేదవారి జీవితం అగమ్యగోచరంగా మారిందని ప్రజలకు అండగా ఉండవలసిన అధికారులు లంచాలకు అలవాటుపడి ప్రజల జీవితాల్లో ఆవేదన మిగిలిస్తున్నారని వాపోతున్న ప్రజలు.

# చట్టాలను నిరంతరం అధ్యయనం చేయాలి

## ఐఏఎల్ స్టడీ సర్కిల్ లో కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్

అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:
న్యాయవాదులు నిరంతరం చట్టాలను అధ్యయనం చేయాలని కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత పాటిల్ పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెం ఐఎంఏ హాల్ నందు సీనియర్ న్యాయవాది వై.ఉదయ భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్(ఐఏఎల్) జిల్లాస్థాయి స్టడీ సర్కిల్ కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత యుగంలో చట్టాలు రోజురోజుకీ మారుతున్నాయని తెలిపారు. హైకోర్టు సుప్రీం కోర్టులో తీర్పులు కూడా చాలా వస్తున్నాయని కనుక న్యాయవాదులు చట్టాలతోపాటు తీర్పులను కూడా నిరంతరం అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సత్వర న్యాయంకోసం న్యాయవాదులందరూ కృషి చేయాలన్నారు. మూడవ అదనపు మెజిస్ట్రేట్ శివానాయక్ మాట్లాడుతూ కొత్తగా తీసుకువచ్చిన చట్టాలలో ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ చాలా ప్రాముఖ్యమన్నారు. గతంలో ఉన్న చట్టాలకు ఇప్పుడు ఉన్న చట్టాలకు తేడాలను న్యాయవాదులు గుర్తించాలన్నారు. సీనియర్ న్యాయవాదులు గంటా విద్యా సాగర్ రెడ్డి, కెవికె గుప్తాలు మాట్లాడుతూ నూతన చట్టాలతో సత్వర న్యాయం బదులుగా న్యాయం మరింత ఆలస్యం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించడానికే చాలా సమయం పడుతుందని ఈ కొత్త చుట్టాలు తీసుకురావటం కారణంగా న్యాయవాదులు పోలీస్ అధికారులు కొంత గందరగోళానికి గురై ఇంకా జాప్యం జరిగే అవకాశం ఉందన్నారు. బ్రిటీష్ పాలనలో తెచ్చిన రాజ ద్రోహం లాంటి కేసులను 120 బి సెక్షన్లను కూడా వివిధ పార్టీలు వ్యతిరేకించాయని ఇప్పుడు దాని స్థానంలో దేశద్రోహంగా పేరు మార్చి శిక్షణ రెట్టింపు చేయడాన్ని ప్రజానీకం వ్యతిరేకిస్తుందన్నారు. 498 బి సెక్షన్ కింద భార్యాభర్తలు ఆవేశంలో కేసులు పెట్టుకున్నప్పుడు రాజీ పడే అవకాశం లేకపోవడం కారణంగా కుటుంబ వ్యవస్థ నాశనమై దేశమునుగడకు నష్టమన్నారు. ఐఏఎల్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోట్ల మాధవరావు, బొమ్మగాని ప్రభాకర్ లు మాట్లాడుతూ ప్రతిపక్షాన్ని సభలో ఉండనీయకుండా న్యాయ కోవిదులను న్యాయాధిపతులను ప్రజలను సంప్రదించకుండా చట్టాలను మార్చటం సరి కాదన్నారు. అప్రాజస్వామికంగా వచ్చిన ఈ చట్టాలను సవరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్ మాట్లాడుతూ భారతదేశంలో 70 శాతం మంది ప్రజలకు చట్టాల మీద అవగాహన లేదన్నారు. విజ్ఞానవంతులైన వారికే చట్టాల మీద అవగాహన ఉండదన్నప్పుడు సాధారణ ప్రజలకు ఏ విధంగా అవగాహన ఉంటుందో చట్టాలు తెచ్చిన వారికే




తెలియాలన్నారు. ఇప్పటికే భారత దేశవ్యాప్తంగా కొన్ని కోట్ల కేసులు కోర్టుల్లో పెండింగ్లో ఉన్నాయని ఈ నూతన చట్టాలు తీసుకువస్తే న్యాయం ఇంకా ఆలస్యమయ్యే అవకాశం ఉందన్నారు. బిజెపి ఏ చట్టాలను తీసుకొచ్చిన అవి వివాదాస్పదమవుతున్నాయని ప్రజలకు వ్యతిరేకమైన చుట్టాలను తీసుకురావడానికి బిజెపి కంకణం కట్టుకున్నట్లు తెలుస్తుందన్నారు. సెక్యులర్ భావాలను రూపుమాపటానికి ఆర్ఎస్ఎస్ మతఛాందస భావాలను ప్రజల మీద రుద్దడానికి చట్టాలను తెస్తున్నారని ఆయన విమర్శించారు. ధనికులకు టెక్నాలజీని మైంటైన్ చేయగలిగే వారికి నూతన క్రిమినల్ చట్టాలు అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తుందన్నారు. ఇప్పటికైనా చట్టాలను అవగాహన కల్పించి అమలు చేయటానికి సాహసించాలని ఆయన ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. చట్టాలకు, శిక్షలకు వ్యతిరేకం కాదని తప్పు చేసినవారికి శిక్ష పడాల్సిందేనని కానీ అప్రజా సమీకంగా అమాయకులను శిక్షించడానికి మాత్రం వ్యతిరేకం అన్నారు. ప్రజలకు అనుకూలమైన చట్టాలు తెస్తే వ్యతిరేకత రాదని ప్రజలకు అవగాహన వచ్చేవరకు ఈ చట్టాలను రద్దుచేసి మరలా ప్రజా ఆమోదంతో ప్రజా అనుకూల కొత్త చట్టాలను తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ భానుమతి, జూనియర్ సివిల్ జడ్జ్ రామారావు , రెండవ అదనపు మెజిస్ట్రేట్ సాయి శ్రీ, పీపీలు ఆర్ విజయ్ కుమార్, నాగిరెడ్డి, పోసాని రాధాకృష్ణమూర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కీ నేని సత్యనారాయణ, జిల్లా ఐ. ఎల్. ఏ.అధ్యక్షులు ఎస్.సత్యనారాయణ, న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రంగాపూరు పెద్ద చెరువులోకి నీళ్లు వచ్చే విధంగా ఇరిగేషన్ శాఖ చర్యలు తీసుకోవాలి

## రంగాపూర్ గ్రామం ప్రజలు

అక్షర విజేత:అచ్చంపేట
నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం ముకురాల గ్రామంలోని రంగాపురు పెద్ద చెరువుకు గత రెండు సంవత్సరాల నుండి కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ నీళ్లు రావడంలేదని వంగూరు మండలం రంగాపూర్ గ్రామంలోని రైతులు మరియు మత్సకారులు ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ నుండి చెరువుకు వాటర్ రావడానికి కాలువ తీయడం జరిగిందని ఆ కాల్వను అధికారులు సరిగా తవ్వకుండా గుంతలు ,మిట్టలు అలాగే వదిలేసారని రైతులు తెలిపారు.అదేవిధంగా కొంతమంది రైతులు తమ పొలాలు కాల్వ ద్వారా నీరు రావడం వల్ల జాలు పడుతున్నాయని అలాగే కాల్వకు ఇవతల అవతల ఉన్న రైతులు కాలువ మధ్యలో చిన్న గుణలు వేసి మట్టి పోయడం వల్ల కాల్వ పూర్తిగా మూసుకుపోయిందని రైతులు తమ బాధను వ్యక్తం చేయడం జరిగింది. ఇంతకముందు రెండు సంవత్సరాల క్రితం అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు గ్రామాల రైతులు చెరువుకు నీళ్లు రావడంలేదని అధికారులకు చెప్తే పట్టించుకోవట్లేదని తెలియజేసిన పట్టించుకునే పాపాన పోలేదని రైతులు అన్నారు.ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అయినా తమ బాధలను పట్టించుకోనే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఇరిగేషన్ శాఖ అధికారులను కాల్వకు మరమ్మతు చేసి కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కాల్వ నుండి నీళ్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని రంగాపూర్ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. మరియు ఈ చెరువు వలన వెయ్యి ఎకరాలకు సాగునీరు అందుతుందని చాలామంది రైతులు లబ్ధి పొందుతారని రైతులు తెలియజేశారు. ఇకనైనా ఇరిగేషన్ శాఖ అధికారులు అలసత్వం వహించకుండా కాలువకు మరమ్మతులు చేసి నీళ్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు







కోరుతున్నారు.

# 18 సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న

## వ్యవసాయం గురించి పూర్తిగా అవగాహన ఉన్న వ్యక్తిని
## రైతులకు అన్ని విధాలుగా న్యాయం చేస్తా
## పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించే వ్యక్తిని
## ఎమ్మెల్యే, ఎంపీ గెలిపే లక్ష్యంగా కృషిచేసిన
## బిసి ఏ రావడం వలన మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఆశిస్తున్నా
## కాంగ్రెస్ పార్టీ ఎర్రవల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మంగలి తులసి దాస్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషి చేసిన నాకు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇవ్వాలని మంగలి తులసి దాస్ అన్నారు.శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తులసిసిదాస్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, 18 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. వ్యవసాయం గురించి పూర్తిగా అవగాహన ఉన్న వ్యక్తిని, రైతు బాధలు నాకు తెలుసని ఆయన అన్నారు. నేను మార్కెట్ కమిటీ చైర్మన్ గా అయిన తర్వాత రైతులకు అన్ని విధాలుగా న్యాయం చేస్తానని ఆయన అన్నారు.18 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉండి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషి చేశానని ఆయన అన్నారు. నేను స్వయంగా రైతునని, రైతు బాధలు తెలిసిన వ్యక్తిని అని ఆయన అన్నారు. వ్యవసాయం గురించి పూర్తిగా అవగాహన ఉన్న వ్యక్తిగా నాకు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇచ్చే ఆలోచన అధిష్టానం చేయాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ నియోజకవర్గం అధిష్టానం చెప్పిన మాటలను తూచా తప్పకుండా పాటించే వ్యక్తిని కాబట్టి నాకు వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇచ్చే ఆలోచన చేయాలని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికలో వికారాబాద్ ఎమ్మెల్యే గెలుపు కోసం'ఎంపీ గెలుపు కోసం శాయా శక్తుల కృషి చేశామని ఆయన అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే అసెంబ్లీ స్పీకర్ అన్ని విధాలుగా ఆలోచన చేసి వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కష్టపడ్డ వారికే ఇవ్వాలని ఆయన సూచించారు. అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషి చేసిన నాకు దక్కే విధంగా చూడాలని మంగలి తులసిదాస్ పేర్కొన్నారు.

# మరిపెడలోఘనంగా బీసీ నాయకుని పుట్టినరోజు వేడుకలు

## ఘనంగా నిర్వహించిన మరిపెడ మండల అధ్యక్షులు ఉప్పల రమేష్



అక్షర విజేత మరిపెడ:–
మరిపెడ మండలం లో బిసి సంక్షేమ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుండాగాని వేణు పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు.బిసి సంక్షేమ సంఘం మండల యాత్ అధ్యక్షులు ఉప్పల రమేష్ ఆధ్వర్యంలో మండలంలోని శ్రీశ్రీ మాకుల వేంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కుటుంబ సభ్యుల పేర్ల మీద పూజలు చేసారు. గుండాగాని వేణు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు.అనంతరం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బీసి నాయకుల తో కలిసి కేక్ కట్ చేసి వేణు కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో డోర్నకల్ నియోజకవర్గం అధ్యక్షులు ముత్యం రాకేష్. బిసి సంక్షేమ సంఘ మండల కార్యదర్శి కోత్తకోండ భరత్.ఏదులపురం ప్రవీణ్.దేవాసాని సంతోష్. లింగమూర్తి,బాలకృష్ణ ,వెంకట్ సాయి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



అక్షర విజేత, గోపాలపురం
తూర్పుగోదావరి జిల్లా. గోపాలపురం నియోజకవర్గం,దేవరపల్లి మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో శిక్ష సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా 6 వ రోజున బడిలో పిల్లల తల్లులచే మొక్కలు నాటే కార్యక్రమము , కిచెన్ గార్డెన్ మరియు పర్యావరణ పరిరక్షణకు ఎకో క్లబ్స్ మొదలైన కార్యక్రమాలను ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల్లో నిర్వహించినారు. తల్లిదండ్రులను పాఠశాలలకు ఆహ్వానించి పై కార్యక్రమాలు నిర్వహించారు. మరియు వారోత్సవములలో చివరి రోజు 29 జూలై 2024 సోమవారం అన్ని ప్రభుత్వ పాఠశాలలో. శుభదిన్ భోజనం ఏర్పాటు చేయడానికి 45 ప్రభుత్వ పాఠశాలల లోను దాతల సహకారం తో వారి పేరున విద్యార్థులకు ఒక స్వీట్ గాని పండు లేదా ప్రత్యేక భోజనం ఏర్పాటు చేసేందుకు సహకరిస్తున్నా రని ప్రధానోపాధ్యాయులు తెలిపినట్లు మండల విద్యాశాఖ అధికారులు ఎం. తిరుమల దాసు కె ఆర్ ఎస్ వి వి.. అప్పారావు లు శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని మండల స్థాయిలో పర్యవేక్షించారు. జాతీయ విద్యా విధానము అమలు జరిగే నాలుగు సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ శిక్ష సప్తాహ అనే కార్యక్రమంలో జాతీయస్థాయిలో.22/07/2024 నుంచి నిర్వహించు చునట్లు తెలియజేసినారు. సోమవారం అన్ని ప్రభుత్వ పాఠశాలలో. శుభదిన్ భోజనం ఏర్పాటు చేయడానికి 45 ప్రభుత్వ పాఠశాలల లోను దాతల సహకారం తో వారి పేరున విద్యార్థులకు ఒక స్వీట్ గాని పండు లేదా ప్రత్యేక భోజనం ఏర్పాటు చేసేందుకు సహకరిస్తున్నా రని ప్రధానోపాధ్యాయులు తెలిపినట్లు మండల విద్యాశాఖ అధికారులు ఎం. తిరుమల దాసు కె ఆర్ ఎస్ వి వి.. అప్పారావు లు శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని మండల స్థాయిలో పర్యవేక్షించారు. జాతీయ విద్యా విధానము అమలు జరిగే నాలుగు సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ శిక్ష సప్తాహ అనే కార్యక్రమంలో జాతీయస్థాయిలో.22/07/2024 నుంచి నిర్వహించు చునట్లు తెలియజేసినారు. శుక్రవారం నాడు వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులచే మరియు విద్యార్థులచే స్మార్ట్ టివి లలో మరియు, ఐ , ఎఫ్ పి.లో స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలు నిర్వహించారు . విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానించి వాటి విశిష్టతలను తెలియజేశారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
STAY CONNECTED
SUBSCRI ENABLE NOTIFICA
విజేత
ఆదివారం 28 జూలై 2024
హైదరాబాద్

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి డ్రా. నాగమణి



అక్షరవిజేత,కంగ్టి :
గత వారం రోజులుగా కంగ్టి మండలంలో వాన ముసురు వదలడం లేదు. వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తడిసి ముద్దవుతున్నారు. మరో మూడు రోజులు వాన ముసురు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండడంతో కంగ్టి మండల ప్రభుత్వ వైద్యాధికారి నాగమణి ప్రజలను అప్రమంగా ఉండాలని సూచించారు.
పరిసర ప్రాంతాలలో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని, లేదంటే నీటిలో దోమలు వృద్ధి చెందే ప్రమాదం ఉందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. నీటి ద్వారా వచ్చే వ్యాధులను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు అధికంగా వచ్చే ప్రమాదం ఉన్నందున రద్దీగా ఉండే ప్రదేశాలకు వెళ్లొద్దన్నారు. ఫంగల్ ఇన్ఫెక్షన్ల నివారణ కోసం కాచివడబోసిన నీటినే తాగాలన్నారు. దోమలు దరిచేరకుండా దోమ నిరోధకాలు, దోమ తెరలు వాడాలని తెలిపారు, చిన్నపాటి జ్వరం వచ్చినా ఆసుప్రతికి వెళ్లి వెద్యులను సంప్రదించాలని కోరారు. సీజనల్ వ్యాదులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## జిల్లా పరిషత్ హై స్కూల్లో శిక్ష సప్తహ్ కార్యక్రమం



అక్షర విజేత, గోపాలపురం
గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి అంబటి సత్యనారాయణ రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు. క్లబ్ ఫర్ లైఫ్ మిషన్ దే కార్యక్రమాన్ని నిర్వహించారు. బయాలజీ ఉపాధ్యాయులు 30 మంది విద్యార్థులచే ఈకో క్లబ్. ఏర్పాటు చేశారు. ఈ క్లబ్బుకు ప్రధానోపాధ్యాయురాలు బి. శ్రీలక్ష్మి కన్వీనర్ గా, బయాలజీ ఉపాధ్యాయుడు, ఈ శ్యామ్ సుందర్, కోఆర్డినేటర్గా వ్యవహరించారు ఈ కార్యక్రమంలో భాగంగా ప్లాంట్ 4 మదర్ ప్రకారం విద్యార్థులు, వారి తల్లులు పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం తిరుమల దాసు, కే ఎస్ ఎస్ వి అప్పారావు, పాఠశాల ఉపాధ్యాయులు. యు. శంకరుడు, సిహెచ్ శ్రీనివాస్, వి వి కే రామారావు, ఎం వేములరాజు, ఎన్ వి కుమారి పాల్గొన్నారు.

## భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతిపత్రం




అక్షర విజేత :నర్సింహుల పేట
అంబేద్కర్ ఆలోచన విధానం ముందుకు తీసుకవెళ్లుచు నిమ్న జాతులు విద్య ఉద్యోగ రంగాలలో ముందు వరుసలో ఉండాలని తెలంగాణ రాష్ట్ర అంబెద్కర్ యువజన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు దళిత రత్న కామ సంజీవ రావు ఆకాంక్షి చారు.ఈరోజు నర్సి%శీ%హుల పేట మండల అధ్యక్షులు ఎర్ర వెంకట్రాంనర్సయ్య ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ ను కలసి మండల కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతిపత్రం సమర్పించనైనది. అదే విధంగా బడుగు బలహీన వర్గాల ఉద్యోగులు అంబెద్కర్ ఆలోచనలా భాగంగా పే బ్యాక్ సోసైటీ టు విధానంలో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్య దర్శి తప్పెట్ల వీరన్న జిల్లా కార్యవర్గ సభ్యులు మంకాలి మల్లయ్య మరియు %ణ. ూ. ూ%.రాష్ట్ర కమిటీ సభ్యులు రాంపాక సుధాకర్ నర్సింహులపేట మండల కార్యదర్శి దళిత రత్న మందుల ఉప్పలయ్య మందుల రామ్మూర్తి ఏర్పుల శ్రీరాములు పాల్గొన్నారు

## అవినీతికి పాల్పడ్డ వారిపై చర్యలు ఏవి...? గిరిజన మహిళలు ఆవేదన

**సంఘమిత్ర సీసీలకు అండగా అధికార యంత్రాంగం**

**స్వయం సహాయక సంఘాలల్లో 18 లక్షలు స్వాహాకి కారకులైన వారిపై చర్యలు ఏవి**



అక్షరవిజేత, కె.వి.బి.పురం
తిరుపతి జిల్లా కె.వి.బి.పురం మండలం కళంగిఆదరం యానాది గ్రామ సమైక్య లో లోన్ నగదు రీపేమెంట్ విషయంలో అప్పటి సంఘమిత్ర వై.మునెయ్య వివో అధ్యక్షురాలు చెంచులక్ష్మమ్మ సీసీ సురేష్ కిషోర్లు చాకచక్యంగా వ్యవహరించి వసూలు చేసిన నగదుకు లెక్కలు రాయకుండా సంఘమిత్ర వై.మునెయ్య వసూలు చేసిన నగదును బ్యాంకులో జమ చేయకుండా వివో అధ్యక్షురాలు చెంచులక్ష్మమ్మ సీసీ లు సురేష్ కిషోర్ లకు తమ సహాయసహకారాలు అందించి వసూలు చేసిన సొమ్మును తమ సొంతాలకు వాడుకున్నారు ఆడిట్ లో వసూలే కనట్టుగా అప్పటి సంఘమిత్ర స్క్రీన్ పై చూపించాడుబ్యాంక్ స్టేట్మెంల్లో కూడా ట్రాన్సెక్షన్ లేకపోవడంతో ఆడిటర్స్ కూడా చూసి చూడనట్లు ఒకే చేసేశారు 2 సంవత్సరాలు కష్టపడి పస్తులు వుండి కట్టిన సొమ్ము మండల మహిళా సమైక్య కు చేరలేదని తీసుకున్న లోన్ తిరిగి వడ్డీతో సహా చెల్లించాలని లేని పక్షంలో బ్యాంక్ లోన్లు మంజూరు చేయడం కుదరదని మండల సమైక్య అధికారులు తేల్చి చెప్తున్నారు మోసపోయిన మాకు అధికారులు న్యాయం చేయకపోగా మోసం చేసినవాల్లకు అండగా ఉండి వాళ్ళు తినేసిన నగధునుకూడ మనుండే వసూలు చేయాలని చూడడాన్ని గిరిజన మహిళలు తీవ్రంగా ఖండిస్తున్నారు సంబంధిత అధికారులు స్పందించి విచారణ చేపట్టి అక్రమాలకు అవినీతికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకుని వారి నుంచి సంఘ సభ్యులు చెల్లించిన నగదును రికవరీ చేసి సంఘాలలోన్లను క్లియర్ చేయాలని మోసం చేసిన అధికారులను వదిలేసి మోసపోయిన మమ్మల్ని కట్టమనడం సమంజ్యసం కాదు ఆదరం గ్రామ సర్పంచ్ తుపాకుల. రాణెమ్మ ఈ విషయం పై భారత జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ దృష్టికి తీసుకువెళ్ళడానికి అందరూ సహకరించాలని గిరిజనులకు అండగా అడిగేవారు లేరని అత్యుత్సాహం చూపుతున్న కొందరు అధికారులు నాయకులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని కోరేరు

## కబ్జాకు గురవుతున్న రోడ్లు

**ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు.**

**రోడ్లు ఆక్రమించిన దుకాణాల యజమానులు**

**చర్యలు తీసుకోని సవరించాలి.**

**అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
వనపర్తి జిల్లా కేంద్రంలో సుందరీకరణ రోడ్లు ఆక్రమించిన షాప్ యజమానులు, బండ్లు, ఆటోలు, డబ్బాలు, పట్టించుకోని అధికారులు. ఆక్రమణలకు వత్తాసు పలుకుతూ జేబులు నింపుకుంటున్న కొందరు ప్రజాప్రతినిధులు. ప్రమాదాలకు గురవుతున్న పాదాచారులు, వాహనదారులు.వెంటనే చర్యలు తీసుకోని సవరించాలని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు . గత కౌన్సిల్ లో కొన్ని రోడ్లను సెలెక్ట్ చేసి సుందరీకరణ పేరుతో అభివృద్ధి చేయాలని 20 కోట్లు బ్యాంక్ అప్పుగా తీసుకున్న మున్సిపాలిటీ. జిల్లా కేంద్రానికి వచ్చిన పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్ అట్టహాసంగా ప్రారంభించేసి వెళ్లారు అయితే వాటి పేరుపై రాజీవ్ చౌక్ నుండి డిపో వరకు, బస్టాండ్ పక్క నుండి సివి రామన్ కాలేజ్ వరకు రోడ్లు మాత్రమే వేయడం జరిగింది. అయినా 60 ఫీట్ లో 40 ఫీట్ల రోడ్లను వేశారని ప్రజలు సంతోషపడ్డారు. కానీ ఇప్పుడు చూస్తే ఆ రోడ్ల లో ప్రజలు కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా ఆక్రమించుకున్నారు. కొందరు షాప్ యజమానులు,బహుళ అంతస్తుల కు ట్రాన్స్ ఫారంలు, మరికొందరు తమ షాప్ లో పెట్టే సామాన్లు మొత్తం రోడ్డుపైనే పెట్టి ఆక్రమించారు. కొందరు ప్రజాప్రతినిధులు డబ్బులు తీసుకుని డబ్బాలను, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఏర్పాటు చేయించారు. బహుళ అంతస్తులలో షాపింగ్ మాల్ , హాస్పిటల్, పెద్ద పెద్ద షాపులకు పార్కింగ్ ప్లేస్ లేకుండానే అనుమతి ఇవ్వడంతో రోడ్లపైనే ఆటోలు బండ్లు టూ వీలర్స్ పెట్టడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కమిషనర్ ఇతర అధికారులకు ఫోన్ చేస్తే పట్టించుకోవడం లేదు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లతో కొందరు డబ్బాలతో డైరెక్ట్ గా డబ్బులు తీసుకుంటున్నారని అపవాదు కూడా ఉంది. దీన్ని పూర్తిగా పరిశీలించి వనపర్తి ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నది.వనపర్తి లో కొందరు ప్రజాప్రతినిధులు పూర్తిగా వీటిపైనే సంపాదిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. కొందరు బ్రోకర్లు ఒక జట్టుగా తయారై వనపర్తిలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో ఉంటూ మేమే అంతా అనుకుంటూ చెప్పుకుంటూ తిరుగుతూ, వీటి వెనుక ఉన్నారని పాలిటెక్నిక్ ఎదురుగా ఒకవైపు రోడ్డు వెడల్పు 40 చేశారు ఇంకోవైపు 40 ఫీట్లు చేయకుండా 34 ఫీట్లకే చేశారు. ఆ స్థలంలోనే మళ్లీ పార్కింగ్ పేరుతో వెహికల్స్ నిలబెడితే రోడ్డు మొత్తం 20 ఫీట్ల గాని ఉంది. అక్కడ కొందరు రాజకీయ నాయకుల కోసం విడిచి పెట్టారనే నిజం అన్నారు.

## రమేష్ నాయుడుని పరామర్శించిన బాసు హనుమంతు నాయుడు



అక్షర విజేత గద్వాల్ టౌన్
బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు నిన్న హైదరాబాద్ లో రిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో బాధపడుతున్న చికిత్స పొందుతూ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సరోజమ్మ రమేష్ నాయుడు మాతృ మూర్తి బోయ బీసమ్మ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న జోగులాంబ గద్వాల బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు నేడు గద్వాల మండలం పరిధిలోని బీరెల్లి గ్రామాలలో వారి స్వగృహం వెళ్లి రమేష్ నాయుడును మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట వైండింగ్ రాములు,పోస్ట్ బీచుపల్లి, అగ్గి రాముడు బీరెల్లి వెంకటేష్,తిరుమల్, గంగాధర్,గోప ,గ్రామ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి .



అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో
నర్వ మండలం లంకాల గ్రామం లో గత గణేష్ చవితి ఉత్సవాలలో పూజా కార్యక్రమాల కు వచ్చిన అన్న ని మా గ్రామానికి ఐమాస్ లైట్లు కావాలని లంకాల గ్రామ ప్రజలు కోరగా ఐదు కూడలిలలో ఐదు ఐమాస్ లైట్ల ను దాదాపు ఐదు లక్షల విలువ గల తన సొంత నిధుల తో ఏర్పాటు చేసిన శ్రీ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ని గ్రామ ప్రజలు పార్టీలకు అతీతంగా స్వాగతించి తన వెంట కదిలి గ్రామం లో అన్ని కుడలిలలో లైట్లు ప్రారంభించిన శ్రీ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి గారికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు జి.లక్ష్మా రెడ్డి ప్యాట వెంకట్ రెడ్డి,బ్రమ్మానంద రెడ్డి,రత్నాకర్ రెడ్డి, రామకృష్ణ,బాలస్వామి,విజయ్,యది రెడ్డి, అజిత్ రెడ్డి,మరియు బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి, శ్రీధర్ శెట్టి, మండ్ల శ్రీనివాస్, డోకుర్ కృష్ణయ్య, డోకుర్ రవి, చిన్న కిష్టన్న,మహీందర్, షఫీ,కాంగ్రెస్ పార్టీ నాయకులూ రామ్ రెడ్డి, కృష్ణ, మొల్ల బాబు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నుంచి ఇద్దరి బహిష్కరణ




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మంద కృష్ణ మందిగా ఆదిశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని రకాల హాని చేస్తూ, మాదిగసమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్న గందమాల నాగ భూషణ్, దల్లా సురేష్ ను బహిష్కరిస్తున్నట్లు ఎంఎస్ పీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సరికెల పోశెట్టి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ తెలిపారు. శనివారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏదో ఒక ఎమ్మార్పీఎస్ అని పెట్టుకుని ఏవో కార్యక్రమాలు చేస్తూ మాదిగ సమాజాన్ని పట్టిస్తున్నారని అన్నారు. మా శ్రేయోభిలాషులు, మద్దతుదారులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ అగ్రకుల పేద వర్గాలు వారికి ఎటువంటి సహాయ సహకారాలు అందించకుండా నిజమైన ఎమ్మార్పీఎస్ పేద వర్గాల కోసం మాదిగల కోసం పోరాటం చేస్తున్న సంస్థను గుర్తించాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు సత్తెమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి భూమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు రోడ్డ ప్రవీణ్, జిల్లా కార్యదర్శి నాగం ప్రదీప్, ఆర్మూర్ మండలాధ్యక్షులు నాగం శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు పెద్దగారి మహేష్, రెంజల్ మండల న యకులు కన్నెర మోహన్, జిల్లా నాయకులు కనుక శ్రీదివ్, మెండోరా నాయకులు గుంటి నిషాల్ తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION



# ప్రభుత్వ డాక్టర్ల ప్రైవేటు దందా

**ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ల తీరు మారేది ఎప్పుడో**

**వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ల తీరే వేరు**

**కాంటాక్ట్ వైద్యురాలిగా పనిచేస్తున్న డాక్టర్ అమ్మ రూటే వేరు**

**ప్రభుత్వాసుపత్రికి వచ్చిన బాలింతలను ప్రైవేటుకు పంపిస్తూ వైద్యం అందిస్తున్న వైనం**

**ఆటోలకు డబ్బులు ఇచ్చి బాలింతలను ప్రైవేటుకు వైద్యానికి తరలిస్తున్న కాంటాక్ట్ డాక్టర్ అమ్మ**
**వెంకటేశ్వర కాలనీలో నూతనంగా వెలిసిన ప్రైవేటు ఆసుపత్రికి పంపిస్తున్నట్లు సమాచారం**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ప్రభుత్వ డాక్టర్ల ప్రైవేటు దందా, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ల తీరు మారింది ఎప్పుడో అని ప్రజలు భావిస్తున్నారు. ఆసుపత్రులు దేవాలయాలు, డాక్టర్లు దేవుళ్ళు, అనేది అనాదిగా ఉన్న భావన. ఏ ప్రాంతమైన ఎక్కడైనా డాక్టర్లకు ప్రజలు ఇచ్చే గౌరవం అది. వారు చెప్పినట్టే అన్ని చేస్తారు. ఆస్పత్రుల పరిస్థితి బాగున్న బాగా లేకపోయినా బొత్తగా అన్యాయంగా ఉన్న సామాన్యులు అంతగా పట్టించుకోరు . కారణం అత్యవసర సమయాలలో ప్రాణ రక్షణ కల్పించేది అందుకు నమ్మకంగా నిలుస్తాయని ఆసుపత్రులు డాక్టర్ల పట్ల అందరి నమ్మకం. కానీ వికారాబాద్ ప్రభుత్వ వైద్యుల తీరే వేరు. ప్రభుత్వ వైద్యుల ప్రైవేటు క్లినిక్ ల దందాపై ప్రభుత్వ అధికారులు సీరియస్ గా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. కానీ ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్న డాక్టర్లు.ప్రభుత్వ ఆసుపత్రిలపై ఉన్న నమ్మకంతో బాలింతలు ప్రభుత్వాసుపత్రికి ఆరోగ్య నిమిత్తం వస్తుంటే ప్రభుత్వ ఆస్పత్రిలో కాంట్రాక్ట్ గైనకాలజిస్ట్ గా పనిచేస్తున్న వైద్యురాలు ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్లతో కుమ్మక్కై ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు లేవంటూ బాలింతలను ఆటోలను పిలిపించి డబ్బులు ఇచ్చి బాలింతలను ఆలంపల్లి మెయిన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తూ సామాన్య ప్రజల దగ్గర నుండి డబ్బులు దండుకుంటూ జేబులు నింపుకుంటున్నారు. ఇదేంటని ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఆమెను ప్రశ్నిస్తే వాళ్లపై చిందులు వేస్తున్నట్లు సమాచారం. జిల్లా వైద్యాధికారులు ప్రభుత్వ ఆస్పత్రులపై పర్యవేక్షణ పెంచాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. బాలింతలను ప్రైవేటు ఆసుపత్రికి పంపిస్తున్న డాక్టర్లును గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. తాను ప్రభుత్వ వైద్యురాలైనప్పటికీ తన సేవలను ప్రభుత్వ ఆసుపత్రి కన్నా ప్రైవేటు ఆసుపత్రిలోనే ఎక్కువగా సేవలు చేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన బాలింతలను చిన్నపిల్లలను పలానా ఆసుపత్రిలో వైద్యం బాగుంటుందని అక్కడికొస్తే నేనే చూస్తానని ఆ ప్రైవేట్ ఆస్పత్రిలో మీకు కావలసిన సౌకర్యాలని ఉంటాయని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులతో నమ్మబలికి ప్రైవేటు ఆసుపత్రిలో తన దందా కొనసాగిస్తున్నారని పట్టణ ప్రజల గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు స్పందించి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే బాలింతలకు గాని చిన్నపిల్లలకు గాని సరైన వైద్యం అందే విధంగా చూడాలని రోగుల బంధువులు, జిల్లా ప్రజలు జిల్లా వైద్య అధికారులను కోరుతున్నారు

# దైవమాతకు జన్మనిచ్చిన ధన్యజీవి అన్నమ్మ

**జ్ఞాపకార్థాన్ని పండుగల నిర్వాహన**

**ఆకర్షించిన విద్యార్థినిల నృత్య ప్రదర్శనలు**

**పాల్గొన్న సెయింట్ జోడ్స్ పాఠశాల యాజమాన్యం**
**పిల్లలు గొప్పవారు కావడం వెనుక తల్లిదండ్రుల ప్రోత్సాహం తప్పనిసరి**

**పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషారాణి, పద్మ**





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

దైవమాతకు జన్మనిచ్చిన ధన్యజీవి అన్నమ్మ అంటూ ఆమె జ్ఞాపకార్థాన్ని పండగల ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రైమరీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉషారాణి, పద్మ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయ, జయన్నాంభ, జననీ, శ్రీతావనీ జయ జేసుని జనని, సకల పుణ్య కన్యకా ఆదర్శిని సకల మానవ మాతృమూర్తి అన్నమ్మ అని కొనియాడారు.

పునీత అన్నమ్మ పేరులోనే ఒక పులకరింత ఒ పలకరింత ఆప్యాయత అంతకుమించిన ఆదరణీయత ఉందంటూ ఆమెను పొగిడారు.అందుకేనేమో తెలుగు నేలలో పునీత అన్నమ్మ పేరిట అనేక మత సంస్థలు,విద్యాలయాలు, వైద్యశాలలు,సాంఘిక సేవా సంస్థలు నెలకొని లక్షలాదిమందికి సేవలందిస్తున్నాయన్నారు. ప్రస్తుత కార్యాన్ని సఫలీకృతం చేస్తున్నాయి. దైవ మానవ సంబంధాలను పెంపొందింపజేస్తున్నాయని వివరించారు.ఈనాడు జూలై 26వ తారీఖున పునీత అన్నమ్మ జ్వాకీముల పండుగను ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. బైబిల్ గ్రంథంలో వీరి పేర్లు కనబడకపోయినా వీరిరువురు రక్షకునికి జన్మనిచ్చిన నిష్కళంక కన్యయైన మరియమాత తల్లిదండ్రులుగా శ్రీ సభ పెద్దలు గుర్తించి, వారి జీవిత విశేషాలు చాలా పవిత్రమైనవని, ధర్మశాస్త్రానికి కట్టుబడి దేవునికి ఇష్టమైన జీవితం జీవించిన పుణ్య దంపతులుగా 1548లో ప్రకటింపబడ్డారన్నారు.పిల్లలు గొప్పవారు కావటం వెనుక తల్లిదండ్రుల హస్తం తప్పకుండా ఉంటుంది అనేది మనందరికీ తెలిసిన సత్యం. మరియతల్లి దేవుని మన్ననకు పాత్రురాలై , పిలుపును చిన్నతనంలోనే స్వీకరించిందంటే తప్పకుండా ఆమెలోని దైవిక భావాలే ప్రేరణ అన్నారు. ఈ దైవిక భావాలు, ఆలాపనల మధ్య ఆమె యవ్వన జీవితం గడిచిందంటే ముమ్మాటికి తల్లిదండ్రుల భక్తి విశ్వాసాల జీవితమే అందుకు కారణమని వివరించారు. మంచి పండ్లు మంచి చెట్ల నుండి మాత్రమే వస్తాయి (మత్తయి 7:17-20).

హన్నా అంటే "దేవుని కృప" అని, జ్వాకీము అంటే "దేవుడు ఉద్ధరించెను" అని అర్థం అని చెప్పారు.వారి పేర్లను బట్టే వారి అనుగ్రహ భాగ్యం ఎలాంటిదో తెలుస్తోందని గుర్తు చేశారు.వారు మనకెల్లరికి పూర్వవంశకర్తలు ప్రభువు వారిని మహిమాన్వితులను చేసే నన్నారు. వారి ద్వారా సృష్టి ఆది నుండి ఆయన కీర్తి వెల్లడైనది" (సిరా 44:1-2) . ఈ పరిశుద్ధ గ్రంథ పలుకులను పోప్ ఈ పుణ్య దంపతులకు ఆపాదించారని వారన్నారు. పూర్వ వంశకర్తలైన వీరి పేర్లతో ముఖ్యంగా పునీత అన్నమ్మ పేరుతో మన తెలుగు ప్రాంతంలో స్థాపితమైన అనేక మఠ సంస్థలు విశేష సేవలు అందిస్తున్నాయన్నారు. ఈ పుణ్యాత్ముల స్మరణ సందర్భంగా పునీత అన్నమ్మ నామ స్మరణలో%ని% వివిధ ప్రాంతాలలో ప్రభు సేవలను అందిస్తూ దేవుని కీర్తిని వెల్లడిస్తున్న వివిధ అన్నమ్మ సంస్థలను ప్రత్యేక విధంగా దీవించి, క్రీస్తు వాక్యాని పరులకు పంచుటకు కావలసిన వరాలతో నింపమని వేడుకుందాం అన్నారు. ఈనాడు మనకు ఇంకో విషేశకరమైన దినం. అదే ఈనాటి మన శ్రీ సభ జగద్గురువులు ఫ్రాన్సిస్ పాపు మరో అడుగు ముందుకు వేస్తూ "అన్నమ్మ జ్వాకీముల" పండుగను "అమ్మమ్మ తాతయ్యల అంతర్జాతీయ దినోత్సవం" గా ప్రకటించారన్నారు.కాబట్టి ఈనాడు ప్రత్యేకముగ మన ఉజ్వల భవిష్యత్తుకై బాటలు వేసి , మనలను ప్రేమతో ఆదరించిన మన అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలను గుర్తుచేసుకుంటూ వారికి దేవుడు వరాలు ఒసగాలని కోరుకుందాం అన్నారు. పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు ధన్యజీవి అన్నమ్మ పండుగలో పాలు పొందడానికి వచ్చిన ప్రతి ఒక్కరిని ఆకర్షించి సంతోషపరిచాయి. పిల్లలను నృత్యలకు మద్దముగ్గులైన తల్లిదండ్రులు మీరు మా పిల్లలైనా అనే నమ్మశక్యంగా లేనట్టుగా ప్రదర్శించారని విద్యార్థినిలకు నృత్యాలు నేర్పిన ఉపాధ్యాయులను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల యాజమాన్యం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో కురువలకు అన్యాయము చేసిన కాంగ్రెస్ పార్టీ



అక్షర విజేత, తాండూరు

ప్రభుత్వం హయాంలో అసెంబ్లీ సమావేశంలో కురువ సోదరులకు గొర్రెల పంపిణీ పథకాని ఎత్తివేయడం కురువ కుల సోదరులని విస్మరించటం మంచిది కాదని తెలియజేస్తున్నాం. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కురువ కుల సోదరులకు.

రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపడతామని ఎన్నికల సందర్భంగా పేర్కొన్న కాంగ్రెస్ పార్టీ మెనీ పోస్టులో చేర్చి నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం సొచినేయమని తెలంగాణ రాష్ట్రంలో కురువ సోదరులు 40 లక్షలు పైచిలుకు జనాభా ఉన్న మాకు ఈ విధంగా అన్యాయం చేయడం సరైనది కాదని ఇప్పటికైనా పునరా ఆలోచన చేసి బడ్జెట్ సవరించి కురువలకు గొర్రెల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తారని ఆశిస్తున్నాం. మరియు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కురువ కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రివర్యులు ఆ ఊసే లేకపోవడం చాలా బాధాకరమని మాపై పక్షపాత ధోరణి ప్రవర్తిస్తే ప్రభుత్వంపై నిరసనలు తెలియజేయడానికి వెనుకాడేది లేదంటూ తెలంగాణ రాష్ట్ర జానపద ఒగ్గు కళాకారుల సంగం ఉపాధ్యక్షులు నాగులపల్లి నరసింహం గారు . ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## గోదావరిముంపు ప్రాంతాలనుసందర్శించిన ములుగు జిల్లా ఎస్పీ శబరీష్





అక్షర విజేత వాజేడు

ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ పరిదిలోని గోదావరి వరద వల్ల ముంపునకు గురి అయ్యే టేకులగూడెం గ్రామం వద్ద తెలంగాణా ఛత్తీస్ ఘడ్ 163 వ జాతీయ రహదారిని పరివేక్షించారు.గోదావరి ముంపు తగ్గేంతవరకు గోదావరి దాటే ప్రయత్నం చేయవద్దని గ్రామస్తులకు, బాటసారులకు పలు సూచనలు చేసి, ముంపునకు గురి అయ్యే కడేకల్లు, కృష్ణాపురం టేకులగూడెం గ్రామాలను సందర్శించి గోదావరి వరద ఎక్కువైతే అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనల మేరకు ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్ళ వలసిందిగా సూచించారు. పేరూరు పోలీసు స్టేషన్ పరిధిలోని (గామ పెద్దలకు, ప్రజాప్రతినిధులకు, రాజకీయ నాయకులకు, సర్పంచులకు, ఉప సర్పంచులకు, అధికార ప్రతినిధులకు ప్రభుత్వ నిషేధిత మావోయిస్టు పార్టీ ఈ జూలై నెల 28 వ తేదీ నుండి ఆగష్టు 3 తేది వరకు మావోయిస్టు వారోత్సవాలు ఉన్నందున ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని సూచించారు మావోయిస్టులకు ఎవరు సహకరించవద్దని, మావోయిస్టుల కదలికలపై ఎవరికైనా సమాచారం తెలిస్తే ఎప్పటికప్పుడు పోలీసు వారికి తెలియపరచగలరని, మావోయిస్టుల వారోత్సహాల పైన నిర్దిష్టమైన నిర్దేశకలు ఆదేశించడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శివమ్ పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నర్వ మండల కార్యవర్గ సమావేశం

అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు జాతీయ ఉపాధ్యక్షులు డీకే అరుణమ్మ, నారాయణపేట జిల్లా అధ్యక్షులు పగడాకుల శ్రీనివాస్ ఆదేశాలమేరకు నర్వ మండల కేంద్రం లో జరిగే బీజేపీ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథి గా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్మికాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం లో నర్వ మండల బీజేపీ నాయకుల సమావేశం లో నర్వ మండలం లో గల కొన్ని సమస్యల పై తీర్మానాలు చేయనైనది.బీటీరోడ్లు నర్వ నుండి జకన్నపల్లి సీపురం వరకు.నర్వ నుండి లక్కర్ దొడ్డీ , కొత్తపల్లి , పెద్ద కడుమూర్ వరకు.నాగిరెడ్డి పల్లి నుండి ఉంధ్యాల వరకు.నర్వ నుండి రాజుపల్లి వరకు.నర్వ నుండి వడ్డేమన్ వరకు డబుల్ రోడ్డు.యంకి నుండి బెక్కర్ పల్లి వరకు.నాగిరెడ్డి పల్లి నుండి బెక్కర్ పల్లి వరకు. ఉందేకోడ్ నుండి రాంపూర్ వరకు. ఉందేకోడ్ నుండి చిత్తనూర్ గేట్ వరకు.జంగం రెడ్డి పల్లి నుండి మెట్టమ్మ గుడి వరకు.వ్యవసాయం బెక్కర్ పల్లి లిఫ్ట్ నాగిరెడ్డి పల్లి లిఫ్ట్చంద్ర ఘడ్ లిఫ్ట్4. కొండదొడ్డి లిఫ్ట్5. పాతర్ చెడ్ నుండి జంగం రెడ్డి పల్లి లిఫ్ట్ 6. యమునోని పల్లి పల్లి వాగు శాశ్వత పరిష్కారంవిద్య

1.పాతర్ చేడ్ హై స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణం.
2.మండలం లోని చాల పాఠశాలలకు బోధనా సిబ్బంది కొరత ఉన్నది
3.ఉదయం మరియు సాయంత్రం పాఠశాలల సమయాలకు ఆర్ టి సి బస్సులు నడపాలి.
4.నర్వ మండల కేంద్రానికి జూనియర్ కళాశాల వైద్యం

నర్వ మండల కేంద్రం లో 50 పడకల ఆసుపత్రి కావాలి.
మరియు ఇంకా అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు.యాంకీ, నాగిరెడ్డి పల్లి



.మరియు రాంపూర్ గ్రామాలకు గ్రామ పంచాయతీ భవనాలు కావాలి.
పై సమస్యల మీద మండల కేంద్రం లో జరిగిన కార్యవర్గ సమావేశం లో తీర్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి జె వై ఎం జిల్లా ఉపాధ్యక్షుడు వావిళ్ళ రవి కుమార్ రెడ్డి బీజేపీ మండల నాయకులు లక్ష్మారెడ్డి నర్వ మాజీ సర్పంచ్ వేంకటేశ్వర్ రావు ఉందేకోడ్ మాజీ సర్పంచ్ జగన్నాథం వెంకట్ రెడ్డి బ్రహ్మానంద రెడ్డి అజిత్ సింహ రెడ్డి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు రాంపూర్ నరసింహ వెంకటేష్ గుండారెడ్డి రత్నాకర్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి విజయ్ రామ్ బాలస్వామి సంజీవ్ కొట్టం శ్రీనివాస్ రెడ్డి యాదవ రెడ్డి రమేష్ వెంకటేష్ ఆంజనేయులు మీసాల అశోక్ గౌడ్ దేవేందర్ నరేష్ హసన్ రాంరెడ్డి నరేందర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# విధి నిర్వహణలో మంచి పేరు సంపాదించడమే ఘనమైన సన్మానం

**-దస్తగిరి పేటలో 14 సంవత్సరాలుగా చక్కటి విద్యను అందించి బదిలీపై విజయ్ కుమార్**

**-బదిలీపై వచ్చిన విజయలక్ష్మి ఘనంగా సన్మానం మాజీ సర్పంచులు యువకులు గ్రామ పెద్దలు**

అక్షర విజేత, తాండూరు

తాండూర్ మండలం దస్తగిరి పేట్ ఉపాధ్యాయుడు విజయ్ బదిలీతో పాఠశాలలో ఘన సన్మానం శనివారం పాఠశాలలో విజయ్ కుమార్ పెద్దమల మండలం నర్సాపూర్ గ్రామ పాఠశాలకు బదిలీ కావడంతో దారూర్ మండల్ గడ్డమీది గంగారం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న విజయలక్ష్మి ఉపాధ్యాయురాలు దస్తగిరి పేటకు బదిలీపై వచ్చారు దీంతో ఇద్దరు ఉపాధ్యాయులను వీడ్కోలు స్వాగతం పలుకుతూ పాఠశాల హెచ్ఎం సుభాష్ అంగన్వాడి టీచర్ అంజమ్మ గ్రామ యువకులు పెద్దలు అభిమానులు సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా విజయ్ కుమార్ దస్తగిరి పేటలో 14 ఏళ్ల పాటు ఉపాధ్యాయ పనిచేసి గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి విద్యార్థులను పాఠశాలకు తీసుకువచ్చి చక్కటి విద్యను అందించడంతో మంచి పేరు తెచ్చుకున్నారు ఉపాధ్యాయుడు పని చేసినప్పటి నుంచి దాదాపు 200 మంది విద్యార్థులు చక్క చదువుకొని ఉన్నతంగా చదువుతున్నారని గ్రామస్తులు అభినందించారు ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచులు వడ్డే శేఖర్ వడ్డే రాములు మాజీ ఎంపీటీసీ కే శాంతు మార్కెట్ కమిటీ డైరెక్టర్ భగవాన్ కరీం మాజీ వార్డు సభ్యులు బిజె పెద్ద శ్రీనివాస్ కుమ్మరి నర్సింలు బిజెచిన్న శ్రీనివాస్ యువ నాయకులు బోయిని అమ్రేష్ కుమ్మరి పాండు ఎండి ముస్తఫా బిజే వెంకట్ కుమ్మరిశంకర్ బిజే నరేష్ బిజే అజంత అయూబ్ బిజె మల్లమ్మ అభిమానులు పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు విజయ్ 14 ఏళ్ల పాటు విద్యార్థులకు చక్కటి విద్యను అందించి అందరి మన్నన లు పొందారని మాజీ సర్పంచులు రాములు, శేఖర్ అన్నారు విజయ్ కుమార్ పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక కృంగ కృషిచేసి పాఠశాలను పరిశుభ్రంగా







ఉంచుకొని విద్యార్థులకు విద్యను అందించడంలో తన సొంత నిధులతో కూడా వారికి సాయి సహకారాలు అందించడం సంతోషం ఉత్తరం అని పేర్కొన్నారు మరోవైపు బదిలీపై వెళ్లిన విజయ్ మాట్లాడుతూ తనకు ఇంత అభిమానంతో ఘనంగా సన్మానించడం 14 ఏళ్ల పాటు ఈ పాఠశాలలో పనిచేయడం స్థానిక నేతలు యువకులు గ్రామ పెద్దలు అంగన్వాడీ టీచర్ అంజమ్మ అందరి సహకారంతో ఈ నేలపాటు విద్యను అందించడం జరిగిందని గుర్తు చేశారు ఎన్నటికీ మీ అభిమానాన్ని మరిచిపోనని ఇప్పుడున్న ఉపాధ్యాయులకు కూడా తన సహకరించిన విధంగా సహకరించి పాఠశాలలను అభివృద్ధితో పాటు విద్యార్థులకు చక్కటి బోధన చేసేందుకు కృషి చేయాలని కోరారు

# నర్సాపూర్ పురపాలక సంఘం సాధారణ సమావేశం లో పాల్గొన్న చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్

**అత్యవసర మరుగుదొడ్లు నిర్మించాలని కౌన్సిల్ సమావేశం తీర్మానం**

**పట్టణంలో కోతులు, కుక్కల బెడదను నియంత్రనకు జిల్లా కలెక్టర్ కి వినతి**

అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:

నర్సాపూర్ మున్సిపల్ సాదారణ సమావేశం జరిగింది. చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఎజెండా ప్రకారం పలు అంశాల పైన చర్చించి పలు తీర్మానాలు చేశారు. నర్సాపూర్ పట్టణంలో ప్రజల రద్దీకి అనుకూలంగా పబ్లిక్ మరుగుదొడ్లు లేనందున మరుగుదొడ్ల నిర్మాణం కోసం తీర్మానం చేశారు. ఈ మరుగుదొడ్లను పట్టణంలోని ధర్మశాల వద్ద, పోస్ట్ ఆఫీస్ వద్ద, కూరగాయల మార్కెట్ వద్ద జనసమూహం ఉన్న ప్రాంతాల్లో నిర్మించుటకు గాను కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. పట్టణంలో శుక్రవారం రోజున నిర్వహించే సంత పట్టణంలోని పురవీధులలో ఇరికిరుకుగా ఉన్న ప్రాంతాల్లో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సంతలో బజార్లు ఇరికిరుకుగా ఉన్నందున ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఆ మార్కెట్ ను మరో ఏరియాకు మార్చాలని కౌన్సిల్ తీర్మానం చేయడం జరిగింది. ఈ మార్కెట్, గాంధీ విగ్రహం ఇండియా బ్యాంకు వరకు నిర్వహించుటకు నిర్ణయం తీసుకున్నారు. అదనంగా మంగళవారం రోజున మార్కెట్ నిర్వహించాలని తీర్మానం చేశారు. మంగళవారం రోజు నిర్వహించే మార్కెట్ గాంధీ విగ్రహం నుండి పోస్ట్ ఆఫీస్ వరకు నిర్వహించాలని తీర్మానించారు. పట్టణంలో కుక్కలు, కోతుల బెడద అధికంగా ఉన్నందున వాటిని నియంత్రించడం



అత్యవసర చర్యగ తీసుకోవడం కోసం మెదక్ జిల్లా కలెక్టర్ కి ప్రతిపాదనలు పంపుటకు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమోద్దీన్, కౌన్సిలర్లు ఇస్రాత్ సిద్ధిక్, సంఘసాని సురేష్, పంబాల రామచందర్, ఒంటెద్దు సునీత బాల్ రెడ్డి, చెలిమిటి లక్ష్మీ నగేష్, తంగేడి పల్లి సరిత, ఆంజనేయులు గౌడ్, పంబళ్ల లక్ష్మీ బిక్షపతి, మున్సిపల్ కమిషనర్ జయత్రామ్ నాయక్, టౌన్ ప్లానింగ్ అధికారి భూపతి, అసిస్టెంట్ ఇంజనీర్ కిష్టయ్య, మేనేజర్ మధుసూదన్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభను జయప్రదం చేయండి





అక్షర విజేత గద్వాల్ టౌన్

జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌక్ దగ్గర పోస్టరు ఆవిష్కరణ చేయడం జరిగింది జులై 28న ఆదివారం ఉదయం 10 గంటలకు ఖమ్మం లో ఎస్ ఆర్ గార్డెన్స్ లో జరిగే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యులు రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభ ను జయప్రదం చేదాం సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా కోశాధికారి జమ్మిచెడు కార్తీక్ మాట్లాడుతూ.అతనిది 5 దశాబ్ధాల విప్లవ జీవితం. ఆటుపోట్ల మధ్య, సిద్ధాంత వైరుధ్యాల మధ్య రాటు దేలిన మనిషే అతడు. ఎన్నో నిర్బంధాలనూ, బెదిరింపులనూ, ఎన్ కౌంటర్లనూ, జైళ్ళనూ ధిక్కరించి ఉద్యమ జెండాను భుజాన మోసిన విప్లవోద్యమ నాయకుడు. ఆయనే కామ్రేడ్ రాయల చంద్రశేఖర్. తన 68 ల వయస్సులో అకాల, అంగీకరించలేని మరణం పొందడం విషాదకరం బాధాకరం చంద్రశేఖర్ ఉద్యమ బాట నల్లేరు మీద నడకలా సాగలేదు అనేక సాధక బాధకాల మధ్య సాగింది.ముఖ్యంగా ప్రజా ప్రతిఘటన వారు ఇల్లందు ప్రాంత ఉద్యమాన్ని దెబ్బతీసే యత్నం చేస్తున్న రోజుల్లో 1996 జూన్ 23న ఎల్లన్న ఎన్ కౌంటర్లో మరణించిన తరువాత, పార్టీ నిర్ణయం, అవసరాల మేరకు ఇల్లందు ప్రాంత ఏజెన్సీ దళాలకు పొలిటికల్ లీడర్ గా కామ్రేడ్ చంద్రశేఖర్ వుండాలని పార్టీ నిర్ణయించింది. 2009 వరకు ఆ బాధ్యతలు నిర్వహించాడులిఆయన మరణించే వరకు నమ్మిన ప్రజాపంథా రాజకీయాల వెనుక దృఢంగా నిలబడ్డాడు. అతివాద, అవకాశవాద ధోరణులను తీవ్రంగా వ్యతిరేకించారు.రాయల చంద్రశేఖర్ పార్టీ ఏ బాధ్యతలనిచ్చినా ఎలాంటి శషబిషలు లేకుండా అంకిత భావంతో భుజాలకెత్తుకున్నాడు. నిర్బంధకాలంలో సహితం కార్యకర్తలతో సంబంధాలు నెలిపాడు. పోలీసు దాడుల సమయంలో కూడా ఎంతో సాహసంతో, ధైర్యంగా వ్యవహరించాడు కార్యకర్తలకూ, ప్రజలకూ ఎంతో అండగా వుంటూ విశ్వాసాన్ని కలిగించాడు ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా జి పి జిల్లా అధ్యక్షుడు జులకల్ మధు పచ్చర్ల తిమ్మప్ప మదిలేటి ప్రభుదాసు పెద్దయ్య శ్రీరాములు దస్తగిరి మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు

## టిసి కావాలంటే వేయి కట్టాల్సిందే శిశు విహార్ స్కూల్ నిర్వాకం





అక్షర విజేత పటాన్చెరు

పటాన్చెరులో నివాసం ఉండే బీరప్ప తన ఇద్దరు కుమారులను గత సంవత్సరం శిశు విహార్ స్కూల్లో చదివించాడు కొన్ని కారణాలవల్ల మరో స్కూల్లో చేర్పించాలని నిర్ణయించుకొని శిశు విహార్ స్కూల్ యాజమాన్యాన్ని టి సి అడిగితే వేయి కడితేనే ఇస్తామని చెప్పారు ఈ విషయమై స్కూల్ డైరెక్టర్ బీనా పెళ్లై అడగగా టి సి కావాలంటే ప్రతి విద్యార్థికి పేరుమీద ప్రభుత్వానికి డిడి కట్టాల్సి ఉంటుందని సమాధానం చెప్పారు,ఇదే విషయమై ఎం.ఈ.ఓ రాథోడ్ నీ వివరణ కోరగా అలాంటి నిబంధన ఏమీ లేదని చెప్పారు,అయినా కూడా డబ్బులు కడితే కానీ టిసి ఇవ్వలేదు గతంలో అనుమతులు లేకుండా పుస్తకాలు అమ్ముతున్నారని ఫిర్యాదుతో స్కూల్కు షోకాస్ నోటీసులు జారీ చేశారు అయినా కూడా శిశు విహార్ స్కూల్ యాజమాన్యం తీరు మారలేదు. గతంలో ఓ కేసులో ఫీజు బకాయిల పేరిట గాని మారే ఇతర కారణాలవల్ల విద్యా సంస్థ టిసి ఇవ్వడానికి నిరాకరించవద్దని టిసి పొందడం విద్యార్థుల హక్కు అని హైకోర్టు తీర్పునిచ్చింది.



# నూతన డిఎస్పి కలిసిన విలేఖరి




**అక్షరవిజేత ఉమ్మడిమహబూబ్నగర్ బ్యూరో:**
ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పరిధిలోని డి ఎస్ పి ఆఫీసర్గా నూతనంగా వచ్చినటువంటి వెంకటేశ్వర్లు నీ కలిసిన విలేకరి ఉమ్మడి విజేత జాతీయ దినపత్రిక బ్యూరో ఇంచార్జ్ వినోద్ కుమార్ కలిసి ఆయనతో మాట్లాడారు మన ఉమ్మడి పోలీస్ డిపార్ట్మెంట్ కి సంబంధించిన ఏ సమాచారైనా పత్రికలో వేసి ప్రజల పక్షాన మేలు చేకూర్చేలా మన మహబూబ్నగర్ జిల్లాలో ఉన్నటువంటి సమస్యలను ఎదుర్కోవాలని ప్రజల పక్షాన ఎప్పుడూ నిలబడాలని ఉన్నది ఉన్నట్టు నిర్భయంగా రాస్తూ మీ ఇన్చార్జి స్థానాన్ని పొందాలని నేను కోరుకుంటున్నాను అభినందనలు తెలిపిన డి.ఎస్.పి వెంకటేశ్వర్లు

# మోర్తాడ్ జీపీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు సన్మానం



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామపంచాయతీ నూతన కార్యదర్శిగా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా మోర్తాడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు శ్రీనివాస్ ను కలిసి మోర్తాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్, మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్, కొమరే శ్రీధర్, జె.డి.పెద్ద గంగారం, చిన్న గంగారం, నాగభూషణం, జావీద్, పలువురుకాంగ్రెస్ నాయకులు నూతన కార్యదర్శి శ్రీనివాసులు పూలమాలలు, వేసి కాలువలుకప్పి, అభినందనలు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ, అభివృద్ధి పథకాలను, అర్హులైన వారికి రాజకీయాలకతీతంగా, పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలను అందిస్తూ, తరాత్ర పనుల నిమిత్తం వచ్చే గ్రామస్తులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ విధులు నిర్వర్తించాలని వారన్నారు. తమ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు సునీల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, ఏమైనాసమస్యలు ఉంటే తమ మోర్తాడ్ మండల కాంగ్రెస్ నాయకులు కృషి చేస్తామన్నారు.

# శాంతియుత నేరాల నియంత్రణ సమిష్టి కృషి అవసరం.

## జిల్లా కలెక్టర్. జిల్లా ఎస్పి



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి**
వనపర్తి జిల్లా ఎస్.పి రావుల గిరిధర్, ఎస్పీ జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, శనివారం కలెక్టరేట్ కార్యాలంలో పుష్పగుచ్ఛం అందించి మర్యాద పూర్వకంగా కలిశారు.జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్.పి రావుల గిరిధర్, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందించి మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో శాంతి భద్రతలు, పోలీస్ శాఖ, పరిపాలక అధికార యంత్రాంగం మధ్య సమన్వయము, జిల్లాకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు. జిల్లాలో శాంతియుత వాతావరణం నేరాల నియంత్రణ జరిగేలా సమిష్టి కృషి అవసరమని ఈ సందర్భంగా అన్నారు. ఇరువురు అధికారులు జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై చర్చించుకున్నారు.

# చోరీ కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

**- నిందితుల నుండి 10 తులాల బంగారం,విదేశీ కరెన్సీ స్వాధీనం**

**- విలేకరుల సమావేశంలో డిఎస్పి రవీందర్ రెడ్డి**








**అక్షర విజేత పటాన్చెరు**
పటాన్ చెరు నియోజకవర్గం అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉండే లిఖిత్ పవన్ కుటుంబ సభ్యులతో కలిసి అరుణాచలం దైవదర్శనానికి వెళ్ళాడు తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టి ఉన్నాయి, ఇంట్లో బీరువా తాళం పగలగొట్టి బంగారు, వెండి ఆభరణాలు దొంగిలించారు. లిఖిత్ పవన్ అమీన్పూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి బొల్లారం కు చెందిన ఇరగ దిండ్ల రవి, దాసరి సోమశేఖర్ పాత నేరస్తులను విచారించగా ఆ నేరం మేమే చేశామని ఒప్పుకున్నారు, అవే కాకుండా బొల్లారం పరిధిలో రెండు ఇండ్లలో, దుండిగల్ పరిధిలో రెండు ఇండ్లలో, అమీన్పూర్ పరిధిలో మూడు ఇండ్లలో మొత్తం కలిపి ఏడు ఇండ్లలో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు, నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. విలేకరుల సమావేశంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి, పటాన్ చెరు సిఐ ప్రవీణ్ రెడ్డి,అమీన్పూర్ సిఐ సదా నాగరాజు ,బొల్లారం సిఐ గంగాధర్, డిటెక్టివ్ సీఐ శేఖర్, ఎస్ఐపి మల్లయ్య, హెడ్ కానిస్టేబుల్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అన్ని శాఖల అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలి

## ఆర్మూర్ డివిజన్ డిఎల్పిఓ శివకృష్ణ





**అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ**
నియోజకవర్గం మండల కేంద్రమైన ఏర్గట్ల గ్రామంలో గల రైతు వేదిక భవనంలో ఈ.జీ.ఎస్, ఐ.కె.పి. వివిధ శాఖల అధికారులతో, మండల కార్యదర్శులతో శనివారం ఆర్మూర్ డివిజన్ డిఎల్పిఓ శివకృష్ణ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఎల్పిఓ శివకృష్ణ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులకు ప్రజలు గురికాకుండా ఉండేందుకై, అన్ని శాఖల అధికారులు సమీక్షగా గ్రామాలలో పారిశుధ్య ,పరిశుభ్రత పనులు ప్రతిరోజు నిర్వర్తించాలన్నారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని మండలంలో గల ఆస్పత్రి వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ప్రజలకు అందుబాటులో ఉంటూ చికిత్సలు చేస్తూ, ప్రజలు గాని విద్యార్థులు గానీ, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, జ్వరాలు బారిన ప్రజలు గురి కాకుండా ఉండేలా అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఇంటింటా ఈన్నో వెటర్ కార్యక్రమాలపై ఆర్మూర్ డివిజన్ డి.ఎల్పి.ఓ. శివ కృష్ణ వివిధ శాఖల అధికారులకుఅవగాహన కల్పించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు చేపడతామని ఆర్మూర్ డివిజన్ అధికారిడి.ఎల్పి.ఓ. శివకృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.వో. వెంకటేశ్వర్లు, ఎం పీ.ఓ.శివ చరణ్, మండల కార్యదర్శులు, మండల వైద్య ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ప్రసన్న, సూపర్వైజర్, ఏ.ఎన్.ఎం.లు, ఆశా వర్కర్లు, ఏపీవో, ఏపిఎం, ఐ.కె.పి.సీ.సీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టీ.ఏ.లు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన





**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన బాల్కొండ లోగల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ప్రభుత్వ కే.జీ.బీ.వీ. విద్యాలయంలో, ఎం. జె. పి. టి. వి. బి. పాఠశాలలో బాల్కొండ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యురాలు ఆయా పాఠశాలల, కాలేజీ విద్యార్థులతో సీజనల్ వ్యాధులపైప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు వర్షాకాలంలో బయట తిను బండారాలను తినవద్దని, వర్షాకాలం బయట తిరిగవద్దని, భోజనం చేసే ముందు చేతులు సబ్బుతో శుభ్రంగా కడుకోవాలని, తమ కళాశాలలోని గదులలో, వసతి గృహాల్లోని గదులలో శుభ్రత పాటించాలని బాల్కొండ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యురాలు డాక్టర్ స్రవంతి ఆహ్వాన విద్యార్థులకు అవగాహన ఏదైనా జ్వరంగాని, చలి జ్వరంగానే వచ్చినట్లు అనిపిస్తే, విద్యార్థిని విద్యార్థులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకోవాలని, జాప్యం చేయవద్దని, ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నామని, అంతేకాకుండా అవసరమైన మందులు సైతం ఉన్నాయని, ఉచితంగానే మందులను చికిత్సను బట్టి అందిస్తున్నామని డాక్టర్ స్రవంతి తెలిపారు. కాలేజీలోని ఆయా పాఠశాలల్లోని గదులను, వసతి గృహాల గదులను, విద్యార్థుల భోజనాన్ని డాక్టర్ స్రవంతి పరిశీలించారు. ఈ సమావేశంలో సి.హెచ్.ఓ. మురళి, హెల్త్ సూపర్వైజర్ వాణి, హెల్త్ అసిస్టెంట్ రాజు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు మాధురి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా ప్రయాణించాలి..






**అక్షర విజేత/ మరికల్ /ధన్వాడ :**
నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు షి టీమ్ ఆధ్వర్యంలో మరికల్ మండల కేంద్రంలో ని,పెద్ద చింతకుంట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు బాల్య వివాహాలు,ర్యాగింగ్,ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్,పొక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్,షీ టీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, బాల్య వివాహాలు మరియు తదితర అంశాలపై విద్యార్థుల కు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాలరాజు, సమీనా లు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ మరియు భద్రత కొరకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని ఏలాంటి ఆపద సమయం లోనైనా షీ టీమ్ నంబర్ 8712670398 కి పిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకొనాలని, ఉన్నత ఉద్యోగాలు సాధించాలని సూచించారు. జిల్లా పరిధిలో మహిళలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సెల్ఫోన్ వినియోగం తగ్గించుకోవాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930,108,100,112 లకు ఫోన్ చేసి పోలీసు మరియు ఇతర శాఖల యంత్రాంగం యొక్క సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షి టీమ్ పోలీసులు చెన్నయ్య, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
ఆదివారం 28 జూలై 2024
హైదరాబాద్

## తోర్తిలో ఒక వ్యక్తికి ఏడేళ్ల జైలు శిక్ష

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండలంలోని తోర్తి గ్రామానికి చెందిన మునిగే చిన్న లింబన్నకు కోర్టు ఏడేళ్ల జైలు శిక్ష తో పాటు, జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు. గత కొంత కాలం క్రితం తోర్తి గ్రామానికి చెందిన కుండ చిన్న సాయన్న కు చెందిన పంట పొలాల్లో, తోటల్లో డ్రిప్పు వేసుకొని పంటలు సాగు చేస్తున్న నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన మునిగే చిన్న లింబన్న అనే వ్యక్తి డ్రిప్పులను దగ్ధం చేశారు. ఈ విషయమై దళిత షెడ్యూల్ కులాలకు చెందిన బాధితుడైన కుండచిన్న సాయన్న తన పంట పొలాల్లో, తోటల్లో గల డ్రిప్పును ఎందుకు దగ్ధం చేశావని చిన్న లింబన్నను అడగగా, డ్రిప్పులను దగ్ధం చేసినట్లు నిన్ను సైతం చంపుతానని కులం పేరుతో దూషించడం జరిగిందన్నారు. దీంతో బాధితుడైన కుండ చిన్న సాయన్న, తనను దూషించి చంపుతానని బెదిరించిన మునిగే చిన్న లింబన్న పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో ఏర్గట్ల పోలీసులు 58/2020 మునిగే చిన్న లింబన్న పై ఏర్గట్ల మండల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆర్మూర్ అధికారి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి, చార్జ్ సీటును కోర్టులో ఫైల్ చేశారు. కోర్టు మెజిస్ట్రేట్ శ్రీనివాస్ నిందితుడు అయినా మునిగే చిన్న లింబన్నకు ఏడు సంవత్సరాల జైలు శిక్ష తోపాటు, జరిమానా విధించడం జరిగింది. ఇట్టి కేసులో ప్రతిభ కనబరిచిన కోర్టు డ్యూటీ ఆఫీసర్ ప్రవీణ్ ను కమిషన్ ఆప్ పోలీస్ అధికారి అభినందించారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనుల బిల్లులు మంజూరు చేయాలి

### హరిదాసుపల్లి కాంట్రాక్టర్ గొల్ల రాఘవేందర్





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ప్రభుత్వం నిర్దేశించిన అమ్మ ఆదర్శ పనులను సకాలంలో పూర్తి చేశానని హరిదాసు పల్లి గ్రామ కాంట్రాక్టర్ గొల్ల రాఘవేందర్ అన్నారు. అమ్మ ఆదర్శ పనుల నిమిత్తం మంజూరైన నిధులలో 25 శాతం నిధులు మంజూరు అయ్యాయని ఆయన స్పష్టం చేశారు. శనివారం హరిదాసుపల్లి కాంట్రాక్టర్ రాఘవేందర్ మీడియాతో మాట్లాడుతూ మిగిలిన 75 శాతం నిధులను వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్దేశిత సమయములో అమ్మ ఆదర్శ పనులు పూర్తి చేయుటకు వడ్డీకి అప్పులు తెచ్చి పనులు పూర్తి చేయవలసి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు ఇచ్చిన వ్యక్తులు మా అప్పు ఎప్పుడు తీరుస్తావని నిలదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సంబంధిత అధికారులు మానవీయ కోణంలో ఆలోచించి మిగిలిన 75 శాతం నిధులను మంజూరు చేసి అప్పులు ఇచ్చిన వ్యక్తుల బారి నుండి రక్షించాలని ఆయన కోరారు. మన గ్రామం గురించి మానవత్వం దృక్పథంతో ఆలోచన చేసి పాఠశాల పనులు చేయాలని మంచి ఆలోచనతో చేశామని ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ఏమైనా చేస్తామని ఆయన అన్నారు. గ్రామం విద్యార్థుల గురించి చేసిన అభివృద్ధి పనుల కోసం వెచ్చించిన రూపాయలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అన్నారు.

## నేడు శివంపేటలో అంగరంగ వైభవంగా బోనాలు!

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి ,నవీన్ గుప్తా!!

అక్షర విజేత, శివంపేట.



శివంపేట మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా బోనాల జాతర మహోత్సవం జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా అన్నారు. అనంతరం మాట్లాడుతూ ఆషాడ బోనాలలో భాగంగా శివంపేటలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు మరియు బోనాలు జరిపిస్తామని అన్నారు. కావున శివంపేట గ్రామ మహిళా మణులు బోనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మహిళా మణులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి నవీన్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధారి మైసమ్మ బోనాల జాతర ఏర్పాట్లు పరిశీలించిన డీసీపీ. ఏ. భాస్కర్

అక్షర విజేత రామకృష్ణాపూర్

మంచిర్యాల జిల్లాలోనీ రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బొక్కలగుట్ట వద్ద ఆదివారం రోజున జరిగే గాంధారి మైసమ్మ బోనాల జాతరకు ప్రతి సంవత్సరం ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున వచ్చి పూజ కార్యక్రమాల్లో పాల్గొంటారు.కావున అట్టి జాతరకు వచ్చే వారికి ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా అధిక సంఖ్యలో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడం జరుగుతుంది.మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ బొక్కలగుట్ట వద్దకు వచ్చి గుడి చుట్టూ పరిసర ప్రాంతాల్లో, గుడి ఆవరణలో,దేవాలయంలో, హైవే రోడ్డు పైన ట్రాఫిక్ పోస్టులు, పార్కింగ్ ఏరియాలను సందర్శించి దేవాలయానికి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా, శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూడాలని, ముఖ్యంగా గత పదిరోజులనుండి వర్షాలు కురుస్తున్న%శీ%దున జాతరకు వచ్చే వారు ఎవరు కూడ పక్కనే ఉన్న రాళ్లవాగు వద్దకు వెళ్ళకూడదని తెలిపారు.జాతరకు వచ్చువారు మద్యం సేవించి వాహనాలు నడపకూడదనీ, మంచిర్యాల నుండి వచ్చు వాహనదారులు పులిమడుగు అండర్ బ్రిడ్జి కింద నుండి యూ–టర్న్ తీసుకోని రావాలని. ఎం ఆర్ గార్డెన్ యొక్క వెంచర్ లో తమ తమ వాహనాలను నిర్దేశించిన పార్కింగ్ స్థలాల్లో క్రమపద్ధతిలో నిలిపాలని, ఎవరు కూడ దేవాలయానికి రాంగ్ రూట్ లో రాకుండా డ్యూటీ లో ఉన్న పోలీస్ వారికి సహకరించగలరనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ. రవికుమార్, మందమర్రి సీఐ. శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ యస్. ఐ. రాజశేఖర్, పోలీస్ సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ -తెలంగాణ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం




అక్షర విజేత ఖమ్మం:–

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ తెలంగాణ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం ఖమ్మం పట్టణంలోని మినర్వ గ్రాండ్ బ్రాంకెట్ హాల్ నందు నిర్వహించబడింది. ఈ సమావేశాన్ని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ జ్యోతి ప్రజ్వలన చేసి అయ్యప్ప పూజ నిర్వహించి సమావేశాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుల్లం రాజు మాట్లాడుతూ... నవంబర్ నెలలో శబరిమల తంత్రి స్వామి, మెయిల్ శాంతుల ద్వారా ఖమ్మం నగరంలో మహా పడిపూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. మేయర్ నీరజ మాట్లాడుతూ అయ్యప్ప పూజకు కావలసిన అన్ని ఏర్పాట్లకు నగరపాలక సంస్థల ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. ఏబీఏపీ జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాసు మాట్లాడుతూ... శబరిమల యాత్ర భక్తుల సహాయార్థం ఎరిమేలి నుంచి పంబ వెళ్లేదారిలో శివంకు దగ్గరలో నారాయణతోడు ప్రాంతంలో అన్నదాన మందిరం నిర్మాణం చేసి శబరిమల దేవాలయం తెరిచిన ప్రతిరోజు ఇక్కడ అన్నదానం నిర్వహించబడుతుందని తెలియజేస్తూ దీనికి తోడుగా 18 అడుగుల ఎత్తు అయ్యప్ప స్వామి విగ్రహం ప్రతిష్ఠించబడుతుందని నిత్యం ఇక్కడ మేల్ శాంతి ద్వారా పూజాక్రతవులు నిర్వహించబడ తాయని తెలిపారు. ఏబీఏపీ నూతన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా పుల్లం రాజు, కార్యదర్శిగా కర్క సిద్దు, కోశాధికారిగా మండా శ్రీనివాస్ లతోపాటు 21 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా కె.అయ్యప్ప దాస్ (కేరళ), అబ్జర్వర్ గా సి.మనోహర్ (తమిళనాడు) వ్యవహరించారు. ఈ సందర్భంగా బెతి తిరుమలరావు మాట్లాడుతూ... గడిచిన రెండు సంవత్సరాలు పూర్తి సహాయ సహకారాలు అందించిన కార్యవర్గ సభ్యులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు, భక్తులు, తదితరులు హాజరై పాలుపంచుకున్నారు.

## సమస్య ఎవ్వరిదైనా చెలించే హృదయానికి డాక్టరేట్ అవార్డు అంకితం

### అందుకున్న గంగులపూడి గిరిధర్ రెడ్డి

అక్షరవిజేత,శ్రీకాళహస్తి



గిరిధర్ రెడ్డి సమాజ సేవలను గుర్తించిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ ఆయనకు డాక్టరేట్ పట్టా అందజేసింది డాక్టరేట్ పట్టా అందింధన్న విషయం తెలుసుకున్న ఆయన అభిమానుల నుంచి వెల్లువెత్తిన అభినందనలు మానవసేవే మాధవ సేవగా భావించే అపారమైన దైవభక్తి సంభూధుడుసమాజంలో జీవించే ఏ చిన్న జీవికి కూడా తన వల్ల ఎలాంటి నష్టం కలగకూడదని భావించే హృదయం కలిగిన సమాజ సేవకుడు ఆపద అన్న ప్రతి ఒక్కరిని హక్కున చేర్చుకుని ఆదరించడం ఆయన ఆనవాయితీ భక్తిశ్రద్ధలు దానధర్మాలె ఆస్తులుగా భావించే మనసున్న మనిషికి సమాజసేవ లో డాక్టరేట్ అవార్డు అందుకోవడం లో గ్రామస్తులు ఆయన అభిమానులు సంతోషం వ్యక్తపరిచారు

## పిడేంపల్లి గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయండి .

### రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉంది.






అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:

నారాయణపేట నియోజకవర్గం, దామరగిద్ద మండలం లోని,పిడెంపల్లి గ్రామం రైస్ మిల్ నుండి పిడేంపల్లి గ్రామం లోపలి వరకు 3 కిలోమీటర్ చాలా దారుణంగా రోడ్డు ఉంది.గత ప్రభుత్వాలు కూడా ఈ రోడ్డు విషయంలో పట్టించుకో లేదు, పిడెంపల్లి గ్రామస్తులు ఇతర పక్కనున్న గ్రామస్తులు ఈ గ్రామానికి రావడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు,మరి ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులు స్పందించి పేట ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి రోడ్డు వేసే దిశగా సహకరించాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు కె. రమేష్,కె.మహేష్,కె. మహిపాల్,బి.నాగేందర్, శీను,ఇ.నితీష్, గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు .

## నేడు శివంపేటలో అంగరంగ వైభవంగా బోనాలు!

### తాజా మాజీ సర్పంచ్ పి, శ్రీనివాస్ గౌడ్!!

అక్షర విజేత, శివంపేట.



శివంపేట మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా బోనాల జాతర మహోత్సవం జరుగుతుందని శివంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆషాడ బోనాలలో భాగంగా శివంపేటలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు మరియు బోనాలు జరిపిస్తామని అన్నారు. కావున శివంపేట గ్రామ మహిళా మణులు బోనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మహిళా మణులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మాజీ పాలకవర్గం సభ్యులు మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీజే అబ్దుల్ కలాం మన దేశానికి చేసిన సేవలు మరువలేనివి .

### హెచ్ఎం అనురాధ..



అక్షర విజేత /మరికల్/ ధన్వాడ :

మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం మన దేశానికి చేసిన సేవలు మరువలేనిదని తీలేరు గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం అనురాధ అన్నారు.శనివారం పాఠశాలలో మాజీ రాష్ట్రపతి అయిన ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్ మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి తన జ్ఞానంతో అంచెలంచలుగా ఎదిగి శాస్త్రవేత్తగా పనిచేసి అంతరిక్ష రంగంలో భారత దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు తెలియజేశారు అనంతరం 2002 లో మన దేశానికి రాష్ట్రపతిగా ఎన్నికై ఐదు సంవత్సరాలు పనిచేశారు. ఈరోజు అంతరిక్ష రంగంలో భారతదేశం ప్రపంచ దేశాలకు సవాలు విసురుతుంది అంటే దీనికి కారణం ఏపీజే అబ్దుల్ కలాం కృషి ఎంతో దాగి ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION



# ఉత్తమ ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టుగా మేనం శ్యామ్

## రెండు తెలుగు రాష్ట్రాల్లోనే ఇన్వెస్టివేటివ్ జర్నలిస్టుగా ముద్ర...

## ప్రకటించిన ఉభయ రాష్ట్రాల జర్నలిస్టుల సంక్షేమ సంఘం...

## క్యూ న్యూస్ వేదికగా ప్రజల కోసం ప్రశ్నించే మేనం శ్యామ్ గళం...

## త్వరలో రవీంద్ర భారతిలో పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం..

## అవార్డుతో పాటు రూ.5వేల నగదు పురస్కారం ..

## అవకాశం ఇచ్చిన క్యూన్ న్యూస్ కు రుణపడి ఉంటా - మేనం శ్యామ్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
తమ ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టుగా మేనం శ్యామ్ నియమితులయ్యారు. ప్రజాగళాన్ని తన కలంగా మలుచుకొని క్యూన్యూస్ వేదికగా నిరంతరం ప్రజల సమస్యలు చూపిస్తూ ప్రజల కోసం తన గళాన్ని వినిపిస్తున్న పరిశోధనాత్మక జర్నలిస్ట్ మేనం శ్యామ్ కు ఉభయ రాష్ట్రాలలో గొప్ప గౌరవం లభించింది. అయితే తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఉత్తమ తెలుగు జర్నలిస్టు పురస్కారాలు అందజేస్తుంది, ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఉత్తమ జర్నలిస్టు -2024 పురస్కార గ్రహీతల వివరాలను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ప్రకటించారు. క్యూ న్యూస్ బ్యూరో చీఫ్ మేనం శ్యామ్ కు ఉత్తమ పరిశోధనాత్మక జర్నలిస్ట్ ఎంపికచేసారు, మొత్తం 40 విభాగాల్లో నిర్వాహక జర్నలిస్టు సంఘాలు వర్కింగ్ జర్నలిస్టుల నుండి దరఖాస్తులు కోరగా, క్యూన్యూస్ వేదికగా చాలా కాలం నుంచి ఎడతెరిపి లేకుండా ప్రజా సమస్యలను ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం ద్వారా బయటికి తీసుకొచ్చి ప్రజల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించి ప్రజల కోసం ఎన్నో తాపత్రయాలు పడ, ఎండ అనకా వాన అనకా రోడ్లపై లోగో పట్టుకొని ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చూపిస్తూ తెలంగాణ ప్రజల మెదడులో ఒక ముద్ర వేసుకున్న మేనం శ్యామ్ ఉత్తమ పరిశోధనాత్మక జర్నలిస్ట్ గా ఎంపికైనట్లు నిర్వాహకులు విడుదల చేసిన ప్రకటన ద్వారా తెలుస్తుంది. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి 40 విభాగాల్లో 41 మంది జర్నలిస్టులను ఎంపిక చేసిన నిర్వాహకులు ఎంపికైన ఉత్తమ జర్నలిస్టులు అందరికీ హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఆగస్టులో జరిగే పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమంలో అవార్డులను ప్రముఖ వ్యక్తుల చేతుల మీదుగా అందజేయున్నట్లు సమాచారం. సంతోషంగా ఉంది...ఇకపోతే తెలుగు రాష్ట్రాల ఉత్తమ ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ గా ఎన్నికైన మేనం శ్యామ్ మాట్లాడుతూ ఉభయ రాష్ట్రాల ఉత్తమ ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ గా ఎంపికైనందుకు గర్వపడుతున్నానని దీనంతటికీ కారణమైన క్యూ న్యూస్ వేదికను ఇప్పటికీ మరువబోనని అవకాశం ఇచ్చిన తీన్మార్ మల్లన్నకు ఎప్పుడు రుణపడి ఉంటానని అలాగే నా సేవలను గుర్తించిన జర్నలిస్ట్ సంఘాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అలాగే నా గలాన్ని ప్రభుత్వాలు మారినా ప్రజల కోసమే ఉపయోగిస్తానని ఇంతటి అవకాశమిచ్చిన ఉభయ రాష్ట్రాల ప్రజలకు కృతజ్ఞతగా ఉంటానని తెలియజేశారు కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు గజ్జల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గిలకత్తుల శ్రీనివాస్, బోడపాటి సుబ్బారావు, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం సోషల్ మీడియా ఇన్చార్జి బాపట్ల కృష్ణ మోహన్, సుపర్ టీవీ న్యూస్ ఎండీ చుండూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29న ఎం బి హైస్కూల్ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు




అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి
ఎంతోమంది విద్యార్థులు పాఠశాలలో చదివి ప్రయోజకులు అయిన ఎం బి హై స్కూల్ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించనున్నారు. ఈనెల 29 న గద్వాల కృష్ణారెడ్డి బంగ్లా సమీపంలోని ఎంబీ హై స్కూల్ 75 సంవత్సరంలో పూర్తి అయినందున ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు జరగబోతున్నాయనీ పాఠశాల హెడ్మాస్టర్ ప్రకాష్ తెలిపారు. ఈ పాఠశాలలో మొదటి సంవత్సరం నుండి ఇప్పటివరకు చదివిన ప్రతి విద్యార్థిని, విద్యార్థులు అందరూ కూడా ఈ ఉత్సవాలకు హాజరై జయప్రదం చేయగలరని కోరుచున్నారు. పూర్వ విద్యార్థుల, ప్రస్తుత హెడ్మాస్టర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందనీ ప్రతి ఒక్కరూ పూర్వ విద్యార్థుల స్నేహితులకు తెలియపరచి ఈ కార్యక్రమానికి హాజరైన ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు పాటించాలి

అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : ఏలేశ్వరం ప్రకృతి పర్యావరణ సమితి పిలుపు నేటి సమాజంలో రోజు రోజుకి పెరిగిపోతున్న పర్యావరణ మనుషుల మనుగడకు ప్రశ్నార్థకమైన పరిస్థితుల్లో ఏలేశ్వరంలోని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సఖిరెడ్డి విజయబాబు సారథ్యంలో నర్సింగ్ హెూమ్ శనివారం ఏలేశ్వరం ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సమితి ఏర్పాటు చేశారు ఈ సమితి ద్వారా ఏలేశ్వరం నగర పంచాయతీలో ప్రకృతి పర్యావరణాన్ని కాపాడాలని దృఢ సంకల్పంతో ఏకగ్రీవంగా తీర్మానించింది. నగర పంచాయతీలో పారిశుద్ధ్య లోపం పర్యావరణానికి అవసరమైన చెట్లను విరివిగా నరికి వేయడంతో అనేక రకాల కాలుష్యంతో పట్టణం నిండి పోయిందని ఈ సమితి ఆందోళన వ్యక్తం చేసింది. ప్రకృతి పర్యావరణ కాలుష్య నివారణకు తీసుకోవలసిన చర్యలపై సమితి చర్చలు జరిపింది. కాలుష్య కోరల నుండి రక్షించేందుకు ప్లాస్టిక్ వాడకాన్ని గ్రామీణ తగ్గించేందుకు ప్రభుత్వ అధికారులు నగర పంచాయతీ అధికారులు యువకులు యువతులు నడుం బిగించి ఏలేశ్వరం ప్రకృతి పర్యావరణన్ని తమ వంతు సహాయ సహకారాలు అందించాలని సమితి పట్టణవాసులకు పిలుపునిచ్చింది. ఏలేశ్వరం నగరానికి సమీపంలో ఉన్న ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్టును సుందరీకరణ చేసే బాధ్యతతో పాటు పట్టణంలో ఉన్న వివిధ పాఠశాలల్లో ఆ పాఠశాల యాజమాన్యాలతో పాటు విద్యార్థిని విద్యార్థులు ప్రస్తుత సీజన్ వర్షాకాలం అయినందున మొక్కలు నాటి తద్వారా వచ్చే స్వచ్ఛమైన ఆక్సిజన్ ను సహజ సిద్ధమైన గాలిని పీల్చుకుంటూ ప్రజలు మంచి ఆరోగ్యవంతులుగా జీవించాలనే సదుద్దేశంతో ఈ సమితిని ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ విజయబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన రెండవ సమావేశంలో ఏలేశ్వరం ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సమితి అనే నామకరణం అడక్ కమిటీని ఏర్పాటు చేశారు. శనివారం ఏర్పాటు చేసిన ఈ నూతన కమిటీకి అధ్యక్షులుగా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సఖిరెడ్డి విజయ బాబును ఏకగ్రీవంగా ఎన్నుకొనుగా ఉపాధ్యక్షులుగా లైన్ అనసూరి నాగేశ్వరరావు కార్యదర్శిగా గోళ్ళ



నాగేశ్వరరావు ఉప కార్యదర్శిగా తిరగటి వీర వెంకట సత్యనారాయణ కోశాధికారిగా కోట శ్రీనివాస చక్రవర్తి ఉప కార్యదర్శిగా రౌతు సహదేవుడు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే అడ్వైజరీ కమిటీ సభ్యులుగా వేల్పుల సూరిబాబు కొత్తవలస వీర వెంకట అనంత శేషగిరిరావు పట్నాయక్ డివివి సత్యనారాయణ జ్యోతుల నాగ సత్య శ్రీనివాస్ కరోతి సత్యనారాయణ అలమండ మధుసూదన్ రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పబ్లిక్ రిలేషన్ సభ్యులుగా శిడగం మాధవరావు రాజా ఊర నానిలను గొల్లంపూడి గణేష్ సహకార సభ్యులుగా సమితి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో లైన్ ఆదిమూలం కనక విజయ్ లైన్ పోరా రాజబాబు ఎస్. మల్లికార్జునరావు సఖి రెడ్డి ప్రభ జర్నలిస్టు గంగా ప్రసాద్ దాసరి కృష్ణ శివాజీ కోరాడ నారాయణరావు జోగా నిచ్చానందం తదితరులు పాల్గొన్నారు లైన్స్ క్లబ్ ఆఫ్ ఏలేశ్వరం బనానా ల్యాండ్ అధ్యక్షుడు డాక్టర్ అనుసూరి నాగేశ్వరరావు వితరణగా తీసుకువచ్చిన మొక్కలను ఏలేశ్వరం ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సమితి కార్యవర్గ సభ్యులకు సమితి అధ్యక్షుడు డాక్టర్ సఖిరెడ్డి విజయబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు.

# వీరభద్రంను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నేతలు





అక్షర విజేత ఖమ్మం టౌన్ :- గురువారం కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గా పుచ్చకాయల వీరభద్రం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కమతం రామకృష్ణ లు వారికి శుభాకాంక్షలు తెలుపుతూ పూల బొకేను అందించి సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు, సొసైటీ డైరెక్టర్లు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, కమతం రామకృష్ణ, నల్లమోతు రవికుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# ఈరోజు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

## - పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## - కూసుమంచిలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

అక్షర విజేత నేలకొండపల్లి
ఖమ్మం: తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కూసుమంచి మండలం పాలేరులో డ్రెయినేజీల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. అనంతరం జుజ్జుల్ రావు పేటలో, తురకగూడెం నుంచి కిష్టాపురం వరకు, తురకగూడెం నుంచి చింతల తండా గ్రామాల వరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కూడా మంత్రి పొంగులేటి



శంకుస్థాపన చేస్తారని తెలిపారు.
కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో చెక్కుల పంపిణీ..
మధ్యాహ్నం 12:30 గంటలకు కూసుమంచి లోని క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తారని తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్ లో జరిగే సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభ కు , ఎస్ ఆర్ కన్వెన్షన్ లో జరిగే శేషు కుమార్ సంవత్సరీకానికి మంత్రి హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా సాయంత్రం 5:30 గంటలకు చింతకాని మండలం జగన్నాధపురంలో కోలేటి సూర్య ప్రకాష్ రావు కుటుంబాన్ని పరామర్శిస్తారని తెలిపారు. సాయంత్రం 6:30 గంటలకు ఖమ్మంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద ఖలీల్ తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదారుస్తారని తెలిపారు. మంత్రి పాల్గొనే ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# అంగన్వాడీలో అక్షరాభ్యాస కార్యక్రమం



అక్షర విజేత పిట్లం.
కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని నాల్గవ అంగన్వాడి సెంటర్లో ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక ఆధ్వర్యంలో పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అక్షరాభ్యాస కార్యక్రమం పిల్లల చదువు ఆ అనే అక్షరంతోనే చదువు ప్రారంభమవుతుందని అభ్యసింపజేయడం పిల్లల భవిత భవిష్యత్తు లో చదువులో పై స్థాయిలో రాణించాలని కొనియాడారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలకు అంగన్వాడి సెంటర్ కు పంపించాలని ప్రభుత్వం పిల్లలకు నాణ్యమైన ఆహారం అందిస్తుందని మంచి చదువును కూడా అందిస్తుందనితల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక, కుమ్మరి రాధా, ప్రవీణ, అనురాధ మరియు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం బాల్కొండ మండలంలోని గ్రామాలలోని బాధిత కుటుంబాలను బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి శనివారం పరామర్శించారు. మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన సాయి అనే వ్యక్తి ట్రాక్టర్ బోల్తాపడడంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను సందర్శించి పరామర్శించి సంతాపం బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి తెలియజేశారు. వన్ వీల్ బి గ్రామానికి చెందిన చౌతి నరసయ్య అనేవ్యక్తి కి వెన్నెముక చికిత్స జరిగింది, విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను సందర్శించి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పరామర్శించి, ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన వడ్ల నారాయణ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బ్యాగు పై చిన్నారులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించిన సి.డి.పి.ఓ. స్వర్ణలత



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని వడ్డాట్ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాల్లో ఈ.సీ.సీ.ఈ. ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ప్రతినెల నాలుగవ శనివారం అంగన్వాడి కేంద్రాల్లో మూడు నుంచి ఆరవ తరగతి వరకు విద్య అభ్యసించే చిన్నారుల విద్యా బోధనపై, పౌష్టికహారంపై, చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులను అడిగి తెలుసుకోవడం జరుగుతుందని భీంగల్ ప్రాజెక్ట్ అధికారిని సి.డి.పి.ఓ. స్వర్ణలత అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు ఏ మేరకు విద్య లో నేర్చుకుంటు, రాణిస్తున్నారు అనే విషయంపై తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా పోర్ట్ పోలియో అనే నూతన బ్యాగుపై చిన్నారుల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్, ఏ.సీ.డి.పి. జ్ఞానేశ్వరి, మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉషారాణి, అంగన్వాడి కార్యకర్తలు కవిత, శోభ, ఏ.ఎన్.ఎం. విజయలక్ష్మి, ఆశ వర్కర్ మమత, చిన్నారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ రాష్ట్రపతి, ప్రొఫెసర్ అబ్దుల్ కలాం ఆజాద్ వర్ధంతి వేడుకలు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల్ కేంద్రమైన మోర్తాడ్ లోని ప్రధాన జాతీయ రహదారి ప్రక్కనే గల రైల్వే స్టేషన్ వెళ్లే దాని పక్కన మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మండల దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి, ప్రొఫెసర్ ఏ.పీ.జే అబ్దుల్ కలాం ఆజాద్ పదవ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఏ.పీ.జే. మాజీ రాష్ట్రపతి, అబ్దుల్ కలాం చిత్రపటానికి జ్యోతిని వెలిగించి, పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోర్తాడ్ మండలదళిత సంక్షేమ నాయకులు మాట్లాడుతూ అను శాస్త్రీయ రంగాలలో నూతన మార్గ నిర్దేశం చేసిన మహనీయుడని వారన్నారు. మిస్సేల్ మ్యాన్ ఆఫ్ ఇండియా భారతరత్న ప్రొఫెసర్ అబ్దుల్ కలాం ఎంతోమంది విద్యార్థులను ప్రొఫెసర్లుగా, ఉన్నత స్థాయిలో శాస్త్రీయ రంగాలలో , పాత్ర వేత్తలుగా శాస్త్ర వేత్తలుగా తీర్చిదిద్దా ఘనత మాజీ రాష్ట్రపతి, అబ్దుల్ కలాం ఘనతని వాడు కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి ఎదుగుతూ ముందుకు సాగాలని వారు కోరారు. ఈ వర్ధంతి వేడుకల్లో దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లురి రాజారాం, నాయకులు జాంబవ చామార్, మామిడి రవి, రామన్నపేట బాబురావు, రవీందర్, అమర్, గంగాధర్, సామ్రాట్ అశోక్, రాము, రణధీష్, బీ.సీ. నాయకులు దశరథ్, సుంకేట్ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా

### తాండూర్ పట్టణ బిజెపి పార్టీ నాయకులు చిత్రపటానికి ఘన నివాళి

అక్షర విజేత, తాండూరు

తాండూరు పట్టణ బిజెపి పార్టీ కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పించారు. శనివారంఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం మన దేశానికి చేసిన సేవలు మరువలేదని. ఉపాధ్యక్షులు దోమ కృష్ణ, చిదిరి ప్రకాష్,కార్యదర్శి చందు,కార్యవర్గ సభ్యులు ఎక్స్ ఆర్మీ ప్రభాకర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ , శివ శరణప్ప ,సాయి చరణ్, పాల్గొన్నారు



# విద్యా ప్రమాణాలు పెంపొందించేలా విద్యాబోధన చేయాలి ఉపాధ్యాయులకు సూచించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ ఉమా హారతి

### తాండూరు పట్టణం ప్రభుత్వ నెంబర్ -2 పాఠశాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్







అక్షర విజేత, తాండూరు:విద్యా ప్రమాణాలు పెంపొందించేలా ఉపాధ్యాయుల విద్యార్థులకు బోధన చేయాలని వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఉమా హారతి అన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో మాట్లాడి పఠనా సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు.
శనివారం పాఠశాలల రాష్ట్ర పరిశీలన బృందంతో కలిసి వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం పాత తాండూరులోని ప్రభుత్వ నెంబర్ -2 పాఠశాలను అడిషనల్ కలెక్టర్ ఉమా హారతి సందర్శించారు. ప్రతి విద్యార్థితో ఆమె మాట్లాడి ఉపాధ్యాయులు విద్యను ఎలా అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల ఉపాధ్యాయులతో కూడా మాట్లాడారు. పాఠశాలలో సౌకర్యాలు, విద్యాబోధన తీరు గురించి ఆరా తీశారు. ఇదే సందర్భంలో ఆమె మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించేలా విద్యనందించాలని సూచించారు.

# సేవా పుస్తకాలు నవీకరించండి.



అక్షర విజేత,ప్యాపిలి: మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల యొక్క సేవా పుస్తకాలు అప్డేట్ చేయాలని మండల విద్యాధికారి వెంకటేశ్వర నాయక్ కి యుటిఎఫ్ నంద్యాల జిల్లా సహాధ్యక్షులు శాంతి ప్రియ,జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి,సీనియర్ నాయకులు అబ్దుల్ లతీఫ్,మండల శాఖ అధ్యక్షులు కృష్ణా నాయక్ స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవా పుస్తకంలో కుటుంబ సభ్యుల వివరాలు, ఏపిజిఎల్ఐ,పిఎఫ్,జిఐ ఎస్,ఉద్యోగుల ఆరోగ్య పథకం తదితర వివరాలు పొందుపరచాలని అదేవిధంగా మెడికల్ లీవులు,సంపాదిత సెలవులు అప్డేట్ చేయాలని కోరారు. విద్యాధికారి మాట్లాడుతూ రెండు వారాల్లోగా అన్ని వివరాలు నమోదు చేస్తామని హామీ ఇచ్చారు.

## ఏపీజే అబ్దుల్ కలాం సేవలు మరువలేనివి . పీస్ ఏంజిల్స్ పాఠశాల కరస్పాండెంట్ కె.మల్లేష్.



అక్షర విజేత /మరికల్/ ధన్వాడ :
మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం మన దేశానికి చేసిన సేవలు మరువలేనిదని పీస్ ఏంజిల్స్ పాఠశాల హెచ్ఎం రఘు జీవన్ అన్నారు. శనివారం పాఠశాలలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా హెచ్ ఎం మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి తన జ్ఞానంతో అంచెలంచలుగా ఎదిగి శాస్త్రవేత్తగా పనిచేసి అంతరిక్ష రంగంలో భారత దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు తెలియజేశారు అనంతరం 2002 లో మన దేశానికి రాష్ట్రపతిగా ఎన్నికై ఐదు సంవత్సరాలు పనిచేశారు. ఈరోజు అంతరిక్ష రంగంలో భారతదేశం ప్రపంచ దేశాలకు సవాలు విసురుతుంది అంటే దీనికి కారణం ఏపీజే అబ్దుల్ కలాం కృషి ఎంతో దాగి ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీస్ ఏంజెల్స్ హై స్కూల్ . కరస్పాండెంటు కే.మల్లేష్, డైరెక్టర్ కే.తిరుపతయ్య, ప్రిన్సిపాల్ రఘు జీవన్, ఉపాధ్యాయులు శివప్రసాద్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శివంపేట మండలమహిళా మణులకు బోనాల పండుగ శుభాకాంక్షలు! తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!




అక్షర విజేత ,శివంపేట.
శివంపేట మండలంలోని వివిధ గ్రామాలలో జరిగే బోనాల పండుగ జరిపే మహిళా మణులకు బోనాల పండుగ శుభాకాంక్షలు అని శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు. అనంతరం జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీర్వాదంతో మండలంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ గ్రామ దేవతలను కోరుకుంటున్నాను అని తాజా మాజీ జెడ్పిటిసి పబ్బామహేష్ గుప్తా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు. పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శిగావడ్లకొండ ఉపేంద్ర



అక్షర విజేత మరిపెడ:- మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త తెలంగాణ ఆశ వర్కర్ల యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శిగా వడ్లకొండ ఉపేంద్ర ను ఏకగ్రీయంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆమెను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర నాయకులు వంగూరు రాములు, కాసు మాధవి , జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ ల ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. మరిపెడ మండలం నుండి ఆశా కార్యకర్తల హక్కుల కోసం నిరంతరంగా పోరాడుతున్న వడ్లకొండ ఉపేంద్ర జిల్లా కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల మండలంలోని ఆశా కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
STAY CONNECTED
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
ఆదివారం 28 జూలై 2024

## కేంద్రీయ విద్యాలయంలో అదనపు సెక్షన్ మంజూరుపై ఎంపీ హర్షం

**. . . కొనసాగుతున్న ఎంపిక ప్రక్రియ**
**. . . ఎంపీ కి ధన్యవాదములు తెలిపిన వీఎంసీ కమిటీ సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు**




అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి : కేంద్రీయ విద్యాలయ నిజామాబాద్ లో 1వ తరగతిలో అదనపు సెక్షన్ మంజూరుకై సహకరించాలని గత రెండు నెలల క్రితం వీఎంసీ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురిని కోరడం , ఆ వెంటనే అదనపు సెక్షన్ మంజూరికై అనుమతులు ఇవ్వాలని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ని కోరిన సంగతి తెలిసిందే. ఇట్టి విజ్ఞప్తిపై మంత్రి, కేంద్రీయ విద్యాలయ ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించి 1వ తరగతిలో అదనపు సెక్షన్ మంజూరుకు ఇటీవల అనుమతి ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో సంబంధిత విద్యాలయ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేసి , అడ్మిషన్ల ప్రక్రియని మొదలుపెట్టారు. అడ్మిషన్ల కొరకు మొత్తం 132 దరఖాస్తులు స్వీకరించామని, కేంద్రీయ విద్యాలయ నియమ నిబంధనలకు అనుగుణంగా , ఈనెల 22 వ తేదీన లాటరీ పద్ధతిన అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించామన్నారు. ఎంపికైన విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రస్తుతం కొనసాగుతుందని, మరో వారం రోజుల్లో తరగతులు ప్రారంభమవుతాయని విద్యాలయ అధికారులు వెల్లడించారు. కాగా ప్రపోసల్స్ పంపడంలో ఆలస్యమైనప్పటికీ , అదనపు సెక్షన్ మంజూరుకు సహకరించినందుకు వీఎంసీ సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు ఎంపీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పిఆర్టీయూలో సభ్యత్వమే ఒక వరం



అక్షర విజేత మరిపెడ:-
పిఆర్టీయూలో సభ్యత్వమే ఒక వరం అని పిఆర్టీయూ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి అన్నారు.పిఆర్టీయూ సభ్యత్వ నమోదు పక్షోత్సవాల ముగింపు సందర్భంగా ఎల్లంపేటలో ఆయన మాట్లాడుతూ పిఆర్టీయూ సంఘం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు గండి కరుణాకర్,సంఘు బాధ్యులు గుర్రం వెంకన్న,వి.వెంకటయ్య,గుగులోతు.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ లైన్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ




అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ నగరంలోని ఫ్యూచర్ లైన్ కిడ్స్ పాఠశాలలో బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ప్రియాంక, స్వప్న మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ మహిళ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే పండుగ కావున విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ సంస్కృతిక ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో బోనాల పండుగ ఆషాడ మాసంలో నిర్వహించడం ప్రత్యేక సంప్రదాయం. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లత, సుమలత, గౌతమి, జమున, సంధ్యారాణి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలోని సమస్యలను పరిష్కరించాలి

## డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ వరకు బీటి రోడ్డు ను వేయాలి

## సిపిఐఎం పార్టీ డిమాండ్

అక్షర విజేత:అచ్చంపేట
భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐ ఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరించాలంటూ నగర పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది.అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు కి సమస్యల పైన వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధన్ సైదులు మాట్లాడుతూ.గత నాలుగు రోజులుగా అచ్చంపేట పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ రాజీవ్ నగర్ కాలనీ మహేంద్ర నగర్ ఏడవ వార్డు చిలుక శాస్త్రపు గేరిలోని సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ప్రధానంగా ఉన్న సమస్యలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో 152 ఇడ్లకు ఒక్కటే బోరు ఉంది ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్ల కలెక్షన్ ఇవ్వాలని అన్నారు.మెయిన్ రోడ్ నుండి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వరకు బీటి రోడ్డు వేయాలి స్తంభాలన్నిటికీ బల్బులు వేయాలి డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో కొంత మందికి ఇల్లు ఉన్న వాళ్లకు ఇచ్చినారు అట్టివారిని విచారణ జరిపి లేని వాళ్లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఏ బి సి డి ఇ ఎఫ్ ఎన్ ఓ పి క్యు ఎం ఎన్ బ్లాకులలో ఉన్న ఇండ్లకు లెట్రిన్ కనెక్షన్ ఇవ్వాలి స్తంభాలకు బల్బులు లేక పాములు రాత్రిపూట ఇళ్ళలో సంచారం చేస్తున్నాయి వెంటనే బల్బులు వేయాలని




అన్నారు.రాజీవ్ నగర్ కాలనీలో ముళ్ళ పొదలను తొలగించాలని అన్నారు.మిషన్ భగీరథ నీళ్లను ప్రతి ఇంటికి కనెక్షన్ ఇవ్వాలని అన్నారు చిలుక శాస్త్రపు గిరి కాలనీలో మురుగు కాలువ సమస్యను పరిష్కారం చేయాలని తెలిపారు.ఈ సమస్యలన్నీ 20 రోజులలో పరిష్కారం చేయకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందే రిలే నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు పెంటమ్మ,టి అరుణ, ఆరిఫా,లింగమ్మ,షబానా, బద్దుల శాంతమ్మ,సువర్ణ,డి లక్ష్మి,బూరం పార్వతమ్మ,ఏ అనిత,టి రాములు, కే లక్ష్మి,పి కవిత,కృష్ణయ్య,రవీందర్ గౌడ్, రామనాథం తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థల ద్వారా గుడ్ బ్యాడ్ టచ్ పై అవగాహన సదస్సు






అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి: పిల్లలకు మంచి చెడు స్పర్శల మీద అవగాహన కల్పించేందుకు స్థానిక ఏలేశ్వరం పబ్లిక్ స్కూల్ ఆవరణంలో పడాల చారిటబుల్ ట్రస్ట్ మరియు సి ఫుడ్ లిమిటెడ్ స్వచ్ఛంద సంస్థల ద్వారా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థలు వారు మాట్లాడుతూమన దేశంలో బాలలపై జరుగుతున్న ఆకృత్యాలకు కఠిన చట్టాలు అమలులో ఉన్నా వారిపై ఆగడాలు ఆగడం లేదు. ఇప్పటికే చాలా మంది బాధితులు ఉన్నారు.కానీ పిల్లలపై ఆకృత్యాలు తమ కుటుంబాలకు సంబంధించిన వారే అధికమని తేలింది. మీ పిల్లలు ఆడపిల్ల అయినా. మగపిల్లవాడు అయినా.బ్యాడ్ టచ్ అంటే ఏంటో తెలపడానికి ప్రయత్నం చేయండి. కొన్ని విషయాలు తెలుసుకుందాం.సాధారణంగా పిల్లలకు ఏ విషయమైనా వారి చదువు లేదా జ్ఞానం ద్వారా తెలిసిపోతాయి. కానీ, గుడ్ టచ్. బ్యాడ్ టచ్ మధ్య తేడాపై వారికి అవగాహన కల్పించడం తప్పనిసరి అంటున్నారు. ముఖ్యంగా బాడీలో ప్రైవేటు భాగాల గురించి వారికి చెప్పాలి. దీన్ని ఏదైనా బొమ్మలు లేదా ఇతర కార్టూన్స్ పాత్రల ద్వారా శరీరంలోని వివిధ భాగాలను పిల్లలకు అవగాహన కల్పించాలి. పిల్లలు వారిపై జరుగుతున్న ఆకృత్యాం ఏమిటో తెలుసుకోలేరు కాబట్టి, ఎవరూ కూడా తమ ప్రైవేటు భాగాలను తాకనియవద్దని, మరొకరి పార్ట్‌లను వీరు తాకవద్దని చెప్పాలి.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి సత్యనారాయణ,వైస్ ప్రిన్సిపల్ శేఖర్,పాఠశాల ఇంచార్జ్ సఖిరెడ్డి స్రవంతి,సఖిరెడ్డి వంశీ తదితర ఉపాధ్యాయులు, వివిధ సంస్థల సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు

# చిన్నచింతకుంటలో ఆర్ఆర్ఆర్ సర్వే పూర్తి సహకరించిన రైతులు

## రైతులకు ధన్యవాదాలు తెలిపిన ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి

అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
నర్సాపూర్ నియోజకవర్గంలోని చిన్న చింతకుంట గ్రామాల్లో శనివారం నాడు అధికారులు రీజినల్ రింగ్ ఏర్పాటు కొరకు సర్వే నిర్వహించారు. ఈ సర్వే లో నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, ఎస్సై పుష్పరాజు లు పాల్గొని సర్వే పనులను పర్యవేక్షించారు. ఎన్నో రోజుల నుండి ఆర్ఆర్ఆర్ కొరకు వ్యతిరేకంగా రైతులు పోరాటాలు చేస్తున్నా సంగతి పాఠకులకు తెలిసిందే ఎట్టకేలకు అధికారులు రైతులను ఒప్పించి చిన్న చింతకుంట సర్వే పూర్తి చేశారు. ఇక రత్నపూర్ రెడ్డిపల్లి గ్రామాల్లో ఇంకా సర్వే చేయాల్సి ఉంది. సర్వేకి పూర్తిగా సహకరించిన రైతులకు ఆర్డీవో



# రామ్ రహీం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు

అక్షర విజేత:అచ్చంపేట
అచ్చంపేట పట్టణంలో రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు పూలమాలవేసి ఆ మహాత్మునికి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షుడు మహబూబ్ అలీ మాట్లాడుతూ.ఏపీజే అబ్దుల్ కలాం అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ప్రతి ఒక్కరు మంచి ఉన్నత చదువులు చదివి ఏపీజే అబ్దుల్ కలాం లాగా శాస్త్రవేత్తలు కలెక్టర్లు ఇంజనీర్లు పెద్ద పెద్ద చదువులు చదవాలని అబ్దుల్ కలాం కలలుగన్న దేశం ఏపీజే అబ్దుల్ కలాం లాగా శాస్త్రవేత్తలు కలెక్టర్లు ఇంజనీర్లు పెద్ద పెద్ద చదువులు చదవాలని అబ్దుల్ కలాం కలలుగన్న దేశం ఉండాలని ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ తో పాటు ఖాజా మియా, శ్రీనివాసచారి,అఖిల్,అశోక్, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.



Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNE HITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state . Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 ,